WWW.KALAMNIGHA.COM
కలం నిఘా
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ శుక్రవారం 22 నవంబర్ 2024
సంపుటి: 14, సంచిక: 233, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

కోటి మంది మహిళలను...

## కోటీశ్వరులను చేస్తాం

గత ప్రభుత్వానిది గడీల పాలన: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



2

ఆడబిడ్డకో న్యాయం...

## ఆదానీకో న్యాయమా

మోడీని విమర్శిస్తూ ఎమ్మెల్సీ కవిత ట్వీట్



2

# అదానీ దోపిడీలో... బడే భాయ్.. వాటా ఎంత?



### అమెరికానే మోసం చేయాలని చూసిన ఘనుడు





- భారత అధికారులకు లంచం ఇవ్వజూపిన మోసగాడు
- అదానీతో కాంగ్రెస్, బీజేపీ అనుబంధం దేశానికి అవమానం
- అదానీతో చేసుకున్న ఒప్పందాలను బయట పెట్టాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు
- పిల్లలు పిట్టల్లా రాలుతుంటే దిద్దుబాటు చర్యలేవి
- సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు

హైదరాబాద్,నవంబర్ 21 (నిఘా న్యూస్): అదానీ గ్రూప్స్ అధినేత గౌతమ్ అదానీపై యూఎస్ అభియోగాలు నమోదయ్యాయి. కంపెనీ అధికారులకు లంచాలు ఇవ్వజూపడంతోపాటు ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చి నిధుల సమీకరణకు పాల్పడినట్లుగా న్యూయార్క్ ఫెడరల్ ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. అదానీ గ్రూప్స్ అధినేత గౌతమ్ అదానీపై యూఎస్ అభియోగాలు నమోదయ్యాయి. కంపెనీ అధికారులకు లంచాలు ఇవ్వజూపడంతోపాటు ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చి నిధుల సమీకరణకు పాల్పడినట్లుగా న్యూయార్క్ ఫెడరల్ ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఆసక్తికర ట్వీట్ చేశారు. అగ్రరాజ్యం అమెరికానే మోసం చేయాలని చూసిన ఘనుడు. భారత ప్రభుత్వ అధికారులకు లంచం ఇవ్వజూపిన మోసగాడని విమర్శించారు. అదానీతో కాంగ్రెస్, బీజేపీ అనుబంధం దేశానికి అవమానం, అరిష్టమన్నారు. రామన్నపేటలో సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం ఎంత ఇవ్వజూపిండో, మూసీలో అదానీ వాటా ఎంతో అంటూ ప్రశ్నించారు. ఇలాంటి మోసగాడికి దగాకోరుకా తెలంగాణలో పెట్టుబడుల అనుమతులు ఎలా ఇచ్చారంటూ మండిపడ్డారు. తక్షణం అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ అనుమతులను రద్దు చేయాలని. అదానీతో చేసుకున్న చీకటి ఒప్పందాలు అన్నీ బయట పెట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఆస్తులను కొల్లగొట్టే మీ కుయుక్తులలో మీ భడే భాయ్ వాటాఎంత మీ అదానీ భాయ్ వాటా ఎంత మీ హైకమాండ్ వాటా ఎంత? అంటూ కేటీఆర్ సోషల్ మీడియా వేదికగా నిలదీశారు.గౌతమ్ అదానీ, ఆయన బంధువు సాగర్‌తో పాటు మరో ఏడుగురిపై అభియోగాలు నమోదయ్యాయి. అదానీ, అనుబంధ సంస్థలు 20 సంవత్సరాల్లో రెండు బిలియన్ డాలర్ల లాభం ..మిగతా 2లో

మన్ కి బాత్ తరహాలో...


## చంద్రన్నకు చెప్పుకోండి

త్వరలో ఏపీలో వినూత్న కార్యక్రమం

ప్రజలతో నేరుగా మాట్లాడనున్న ముఖ్యమంత్రి

సంక్రాంతి నుంచి ఈ కార్యక్రమం ప్రారంభమయ్యే అవకాశం

అమరావతి నవంబర్ 21(నిఘా న్యూస్): ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిర్వహిస్తున్న మన్ కీ బాత్ తరహాలోనే ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ప్రజలతో నేరుగా మాట్లాడనున్నారు. సంక్రాంతి నుంచి ఈ కార్యక్రమం ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం దీనిపై చర్చలు జరుగుతున్నాయి. ఆయన హయాంలోనే 1995 నుంచి 2004 మధ్య డయల్ యువర్ సీఎం నిర్వహించారు. ఇప్పుడు మన్ కీ బాత్, డయల్ యువర్ సీఎం కార్యక్రమాల కలయిక ద్వారా ప్రజలతో మమేకం అయ్యేందుకు ఆయన సిద్ధమవుతున్నారు. త్వరలోనే ప్రజలతో ముఖా ముఖి సమావేశాలు నిర్వహించనున్నట్లు అసెంబ్లీ వేదికగా సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఇందుకు అనుగుణంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఆడియో గానీ వీడియో విధానంలో గానీ ఈ కార్యక్రమం నిర్వహించే అవకాశం ఉంది.





## ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుపై ఐసీసీ అరెస్ట్ వారెంట్

2

## సీఎం రేవంత్ తప్పుడు ఆరోపణలు



కబ్జా ఆరోపణలు రుజువు చేయాలని హరీష్ రావు సవాల్

రంగనాయక సాగర్ లో 13 ఎకరాలు రైతుల వద్ద కొన్నాను

రేవంత్ రెడ్డివి బ్లాక్‌మెయిల్ రాజకీయాలు

హరీష్ రావు ఘాటు విమర్శలు

సంగారెడ్డి, నవంబర్ 21(నిఘా న్యూస్): బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు సీఎం రేవంత్ రెడ్డితెరలేపుతున్నాడని సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. భూ కబ్జాలకు పాల్పడుతున్నాడని సీఎం చేసిన తప్పుడు ఆరోపణలపై ఘాటుగా స్పందించారు.గురువారం అందోల్ మండలం మాసాన్‌పల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగనాయక సాగర్ దగ్గర ఇరిగేషన్ భూములను కబ్జా చేశానని నాపై ..మిగతా 2లో



## నేడు లోక్ మంతన్

కార్యక్రమంలో పాల్గొనేందుకు హైదరాబాద్ చేరుకున్న రాష్ట్రపతి

స్వాగతం పలికిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు

కోటి దీపోత్సవంలో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము

2



మూసీ పునరుజ్జీవం నుంచి

## వెనక్కి తగ్గం

ఎన్ని శక్తులు అడ్డుపడినా పూర్తి చేస్తాం

హైదరాబాద్‌ను ప్రపంచస్థాయికి తీసుకు వెళతాం

ఎక్స్ వేదికగా స్పష్టం చేసిన సిఎం రేవంత్

2

## త్వరలో మరికొంతమందికి పదవులు

స్థానిక సంస్థల ఎన్నికల విజయం కోసం కష్టపడాలని మహేష్ కుమార్‌గౌడ్

హైదరాబాద్,నవంబర్ 21 (నిఘా న్యూస్): బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేయలేని అనేక పనులు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌గౌడ్ అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని అభివృద్ధిని ఏడాది కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం అద్భుతమైన పాలన అందించిందన్నారు. 18 వేల కోట్ల రైతు రుణమాఫీ, మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్ల పథకం, 200 యూనిట్ల ఫ్రీ కరెంట్, 500 రూపాయలకే గ్యాస్, 50 వేల ఉద్యోగాలు లాంటి అనేక కార్యక్రమాలు చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని..అందుకే ప్రభుత్వం విజయోత్సవాలు చేపట్టిందని మహేష్ కుమార్‌గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను పూర్తిగా అవగాహన చేసుకొని ప్రజలకు వివరించాలని పార్టీ నేతలకు సూచించారు. ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలు ప్రభుత్వంపైన విపరీతంగా దుష్ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. ప్రతిపక్ష పార్టీలు చేసే దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ వారికి చాలామందికి పదవులు ఇచ్చామని... త్వరలో మరికొంతమందికి పదవులు వస్తాయన్నారు. రాబోయో స్థానిక సంస్థల ఎన్నికల విజయం కోసం కష్టపడాలని మహేష్ కుమార్‌గౌడ్ సూచించారు.



## ఆరు నెలల్లో భూకబ్జా కేసుల విచారణ పూర్తి

భూకబ్జా చేస్తే ఊచలు లెక్కించాల్సిందే

తప్పు చేసిన వారిని ఎవ్వరినీ వదలబోం

వైకాపా హయాంలో చట్టాల దుర్వినియోగం

అసెంబ్లీలో సీఎం చంద్రబాబు వెల్లడి

అమరావతి నవంబర్ 21(నిఘా న్యూస్): భవిష్యత్తులో ఎవరైనా ఆడబిడ్డల జోలికొస్తే ఏం చేయాలో చేసి చూపిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దేశమంతా అధ్యయనం చేసి మహిళల భద్రతకు చట్టాలు చేశామన్నారు. గురువారం శాసనసభలో సీఎం మాట్లాడుతూ.. నేరస్థుల గుండెల్లో రైళ్లు పరుగెత్తేలా లా అండ్ ఆర్డర్ ఉంటుందని స్పష్టం చేశారు. శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్, పీడీ యాక్ట్‌తో పాటు పోలీసు వ్యవస్థ బలోపేతం, మహిళా భద్రత గురించి ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తప్పు చేసిన వారిని వదలబోమని హెచ్చరించారు. గత సర్కారు రాజ్యాంగ విరుద్ధంగా ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ తీసుకొచ్చిందన్నారు. ఈ చట్టంతో మోసాలు, అక్రమాలకు తెరదీశారని ఆరోపించారు. ఈ నల్ల చట్టాన్ని కాల్చి ప్రజల్లో చైతన్యం ..మిగతా 2లో






## డిసెంబర్ 9 నుండి అసెంబ్లీ సమావేశాలు

శాసనసభ సమావేశాలలో పలు బిల్లుల ఆమోదం కోసం ప్రభుత్వం కసరత్తు

2

## కర్నూలులో హైకోర్టు బెంచ్‌కు గ్రీన్ సిగ్నల్

బెంచ్ ఏర్పాటుకు అసెంబ్లీలో తీర్మానం ఆమోదం



అమరావతి నవంబర్ 21(నిఘా న్యూస్): కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు అసెంబ్లీలో తీర్మానం ఆమోదం పొందింది. హైకోర్టు, కేంద్రానికి పంపుతామని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. ఎన్నికల ముందు ..మిగతా 2లో

## జగన్ రెడ్డీ.. బీ కేర్ ఫుల్

నోరు అదుపులో పెట్టుకో, నీలా తెర వెనుక భాగోతాలు నడపను రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్ ఏబీ వెంకటేశ్వరరావు హెచ్చరిక



2



## నేడు లోక్ మంతన్

### కార్యక్రమంలో పాల్గొనేందుకు హైదరాబాద్ చేరుకున్న రాష్ట్రపతి

హైదరాబాద్ నవంబర్ 21(నిఘా న్యూస్): భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రెండు రోజుల పర్యటన నిమిత్తం హైదరాబాద్ కు చేరుకున్నారు. ప్రత్యేక విమానంలో రాష్ట్రపతి బేగంపేట విమానాశ్రయానికి వచ్చిన సందర్భంగా ముందుగానే గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర మంత్రి సీతక్క పలువురు విమానాశ్రయానికి చేరుకున్నారు. ఢిల్లీ నుండి ప్రత్యేక విమానంలో రాష్ట్రపతి రాగానే గవర్నర్, సీఎం రేవంత్ రెడ్డి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్రపతికి పుష్పగుచ్ఛాన్ని అందించి, పలువురు అధికారులు కూడా స్వాగతం పలికారు. అనంతరం ఎన్టీఆర్ స్టేడియంలో జరిగే కోటి దీపోత్సవం కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్రపతి కాన్వాయ్ బయలుదేరి వెళ్లింది. రాష్ట్రపతి కాన్వాయ్ ప్రయాణించే మార్గాల్లో, పోలీసులు అడుగడుగునా నిఘా ఉంచారు. రెండు రోజుల పాటు రాష్ట్రపతి పర్యటన సాగుతున్న సందర్భంగా, హైదరాబాద్ పోలీసులు పలు ప్రాంతాలలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.శుక్రవారం మాదాపూర్ శిల్పకళా వేదికగా నిర్వహించే లోక్ మంతన్ కార్యక్రమంలో రాష్ట్రపతి పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో సుమారు 120 దేశాలకు చెందిన 1500 మంది ప్రతినిధులు పాల్గొంటారని సమాచారం. రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము పర్యటన సందర్భంగా పోలీసులు హైదరాబాద్ లో భారీ బందోబస్తు చేపట్టారు.

## కోటి మంది మహిళలను...
# కోటీశ్వరులను చేస్తాం

హైదరాబాద్ నవంబర్21(నిఘా న్యూస్): ప్రజా ప్రభుత్వం ప్రజలతో మమేకం అవుతూ ప్రజల సమస్యలు తెలుసుంటుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అందుకోసమే ముఖాదముఖీ కార్యక్రమం కి వచ్చామని తెలిపారు. ప్రలజావాణితో పాటు పార్టీ భావజాలం నమ్మి ఓటేసిన ప్రజల అభిప్రాయాలను, ఇబ్బందులను తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం తీసుకువచ్చామని చెప్పారు. గత ప్రభుత్వం ఎప్పుడూ గడీల మధ్య ఉండి పాలన చేసిందని విమర్శించారు. ఈ ప్రభుత్వం ప్రజా పాలన చేస్తుందని అన్నారు. విద్య, వైద్యం మీద ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తోందని చెప్పారు. పెరిగిన ధరలకు అనుగుణంగా డైట్ చార్జీలు 40 శాతం పెంచి అందిస్తున్నామని వెల్లడిరచారు. అనేక పథకాలతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించేందుకు ప్రభుత్వం రాగానే ప్రక్షాళన చేసి 50వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. పదేళ్లలో గ్రూప్ 1 పరీక్షలు సరిగ్గా నిర్వహించలేక గాలికి వదిలేశారని విమర్శించారు. కుటిల ప్రయత్నాలను తట్టుకొని ఉద్యోగాలను భర్తీ చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తూ ఆ వడ్డీని ప్రభుత్వం కట్టనుందని చెప్పారు. మహిళా సంఘాలతో వెయ్యి మెగా ఓల్ట్ల విద్యుత్ ఉత్పత్తికి ఒప్పందం చేసుకున్నామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేసే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందని స్పష్టం చేశారు. అడ్వాన్స్డ్ టెక్నాలజీ తో ముందుకు వెళ్లేలా ప్రభుత్వం తీర్చిదిద్దుతోందని చెప్పారు. ఇది పేద బడుగు బలహీన వర్గాల ప్రభుత్వమని, కుల గణన చారిత్రాత్మక విజయమని అన్నారు. దేశానికి తెలంగాణ మోడల్ గా కుల గణన నడుస్తుందని తెలిపారు. కుల గణనను అడ్డుకోవాలని దోపిడీ దారులు ప్రయత్నం చేస్తున్నారని, వనరులు ప్రజలకు సమానం చేస్తామని హామీ ఇచ్చారు.

## ఆడబిడ్డకో న్యాయం...
# ఆదానీకో న్యాయమా

హైదరాబాద్ నవంబర్ 21(నిఘా న్యూస్): అదానీ వ్యవహారంపై బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కవిత సంచలన ట్వీట్ చేశారు. బీజేపీ, ప్రధాని మోదీపై కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. జైలు నుంచి విడుదల అయ్యాక తొలిసారి కవిత రాజకీయ వ్యాఖ్యలు చేశారు. ఎన్నిసార్లు ఎన్ని ఆరోపణలు వచ్చినా ప్రధాని అదానీ వైపేనా అని కవిత ప్రశ్నించారు.అఖండ భారతంలో అదానికో న్యాయం ఆడబిడ్డకో న్యాయమా అని ప్రశ్నించారు. ఆధారాలు లేకున్నా ఆడబిడ్డను కాబట్టి అరెస్ట్ చేయడం ఈజీ. ఆధారాలు ఉన్నా అదానీని అరెస్ట్ చేయడం మాత్రం కష్టమా అని కవిత ప్రధానిని ప్రశ్నించారు. ఎన్ని సార్లు ఆరోపణలు వచ్చినా ప్రధాని అదానీ వైపేనా అని సూటిగా ప్రశ్నించారు కవిత.

## సీఎం రేవంత్
# తప్పుడు ఆరోపణలు

మొదటి పేజీ తరువాయి...

రేవంత్ రెడ్డి తప్పుడు ఆరోపణ చేశాడు.పచ్చకామెర్ల రోగికి లోకమంతా పచ్చగా కనిపిస్తుంది అన్నట్లు కబ్జాలు చేసే చరిత్ర నీదని ధ్వజమెత్తారు. రైతుల పట్టా భూములను ధరణి ద్వారా13 ఎకరాలు రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు వివరించారు. ఒక గుంట కానీ, ఒక ఎకరా కానీ ఇరిగేషన్ భూమి కానీ, ప్రభుత్వ భూమి కానీ తీసుకున్నట్టు నా చరిత్రలో లేదని స్పష్టం చేశారు. ఏ భూమిని అయితే నేను రిజిస్ట్రేషన్ చేసుకున్నానో ఆ భూమిలోనే ఉన్నాను. నువ్వు ఎప్పుడు వస్తావో చెప్పు రేవంత్ రెడ్డి.. నీ సమక్షంలోనే సర్వే చేద్దాం. నువ్వు ఎన్ని బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేసినా భయపడేది లేదన్నారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున రైతుల పక్షాన నిన్ను ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రేవంత్ రెడ్డి రైతులకు తొమ్మిది హామీలను అమలు చేస్తామని ప్రకటించారు. ఇందులో ఏ ఒక్క హామీన్కైనా నెరవేర్చగలిగాడా అని ప్రశ్నించారు. ఏకకాలంలో రైతు రుణమాఫీ చేయడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం వడ్ల కొనుగోళ్లలో సైతం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రైతులకు మద్దతు ధర కల్పించడంలో, పెట్టుబడి సాయం అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసిందన్నారు. రాష్ట్రంలో 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. మరోపక్క సివిల్ సప్లై కమిషనర్ 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొంటామని ప్రకటించారు. దీని ఆంతర్యమేమిటని నిలదీశారు. మధ్యలో 20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఎక్కడికి పోయిందో చెప్పాలన్నారు. రైతులు పండిరచిన ధాన్యంలో సగం దళారుల పాలయింది. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత, గిరిజన, అసైన్డ్ భూములకు పట్టాలు ఇస్తామని చెప్పి ఆ భూములను రాష్ట్ర ప్రభుత్వం కొల్లగొడుతున్నది. కంపెనీ నిర్మాణాల కోసం ఆ భూములను తన ఆప్తులకు కట్టబెట్టే ప్రయత్నం సీఎం చేస్తున్నాడు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న కేటీఆర్ పై అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని విమర్శించారు.

# మూసీ పునరుజ్జీవం నుంచి వెనక్కి తగ్గం

హైదరాబాద్,నవంబర్ 21 (నిఘా న్యూస్): మూసీ నదిని ప్రక్షాళన చేసి హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి నగరంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తుందని, ఎన్ని శక్తులు అడ్డుపడినా పక్రియ పూర్తి చేసే బాధ్యతను కాంగ్రెస్ ప్రభత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ‘నదుల వెంట నాగరికత వర్ధిల్లాలి..నదులను కబళిస్తే.. మనిషి మనుగడే ప్రశ్నార్థకమవుతుంది. ప్రజా ఆరోగ్యం పటిష్ఠ ఆర్థికం పర్యావరణ కోణాల్లో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చెందాల్సిన హైదరాబాద్‌కు మూసీ ఒక వరం కావాలి. కానీ, శాపంగా మిగిలిపోకూడదు. మూసీ ప్రక్షాళన చేయాలన్నదే ప్రజా ప్రభుత్వ సంకల్పం. ఈ తరానికే కాదు.. తరతరాలకు మేలు చేసే నిర్ణయం. ఈ నిర్ణయానికి అండగా నిలవాలి‘ అని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఈ మేరకు ఎక్స్‌లో సీఎం రేవంత్ ఓ పోస్ట్ చేశారు. కాగా.. మూసీ పరీవాహక ప్రాంతం మురికి కూపంగా మారి.. హైదరాబాదీలకు విష వాయువులు అందిస్తుందని, దుర్భరంగా మారిన వారి జీవన విధానం మార్చేందుకు మూసీని ప్రక్షాళన చేసి, పునరుద్ధరించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. మూసీ వెంట నరకం అనుభవిస్తోన్న పేదవారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. రాబోయే రోజుల్లో యాదవులకు అత్యధికంగా సీట్లు ఇస్తామని, కార్పొరేటర్లు, ఎమ్మెల్యే, ఎంపీ, ప్రజాప్రతినిధులుగా అవకాశాలు పెంచి నాయకులుగా తీర్చిదిద్దే



బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇదిలావుంటే మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టును అడ్డుకోవాలని చూసేవారు కుక్కచావు చస్తారని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. బుల్డోజర్లు ఎక్కించి అయినా ప్రాజెక్టును చేపట్టి తీరతామని ప్రకటించారు. మూసీ కాలుష్యం వల్ల ఆ నది పరీవాహక ప్రాంత ప్రజలు అణుబాంబుతో కలిగే ప్రమాదం కంటే ఎక్కువ దుష్పరిణామాలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. వరంగా ఉండాల్సిన మూసీ.. శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ పునరుజ్జీవంతోనే వారికి ఆ సమస్య నుంచి విముక్తి కలుగుతుందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ గంగా, సబర్మతి నదులను రూ.40 వేల కోట్లతో సుందరీకరణ చేసుకుంటే, తాను తెలంగాణ ముఖ్యమంత్రిగా మూసీ పునరుజ్జీవం చేయొద్దా? అని ప్రశ్నించారు. ప్రధాని చేసిన పనిని మెచ్చుకుంటూ.. మూసీ ప్రక్షాళనపై నకిలీ బీజేపీ నేతలు అవాకులు చవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. కమీషన్ల కోసమే మూసీ ప్రాజెక్టు చేపట్టానని బీఆర్ఎస్ అంటోందని, ఈ మూసీ ప్రక్షాళన చేయకపోతే తన జన్మ దండగ అని భావోద్వేగానికి లోనయ్యారు. ‘రూ.1.50 లక్షల కోట్లతో మూసీ ప్రక్షాళన చేపట్టి.. రూ.25 వేల కోట్లు దోచుకునే ప్రయత్నం చేస్తున్నామంటున్నారని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కర్నూలులో హైకోర్టు బెంచ్‌కు గ్రీన్ సిగ్నల్

మొదటి పేజీ తరువాయి...

కూటమి ఇచ్చిన హామీ మేరకు కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయబోతున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఇప్పటికే ఈ అంశంపై కేబినెట్ ఆమోదించిందని, అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని హైకోర్టు, కేంద్ర ప్రభుత్వానికి పంపుతామని అన్నారు. హైకోర్ట్ బెంచ్ ను కర్నూలులో ఏర్పాటు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసిన అనంతరం చంద్రబాబు మాట్లాడారు. ‘లోకాయుక్త, రాష్ట్ర మానవ హక్కుల కార్యాలయాల తరలింపు ఉండదు, అవి కర్నూలులోనే ఉంటాయి. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం. ఉత్తరాంధ్రలో విశాఖ, సీమలో కర్నూలు, తిరుపతి పట్టణాలను మరింత అభివృద్ధి చేస్తాం. మూడు రాజధానుల పేరుతో గత ప్రభుత్వం మూడు ముక్కలాటలాడి ఏ ప్రాంతం అభివృద్ధి కాకుండా చేశారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో మేము విశాఖ, కర్నూలులో కూడా అమరావతే రాజధాని అని ఆ ప్రాంత ప్రజలను ఒప్పించాం. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం. గతంలో చేశాం... మళ్లీ చేసి చూపిస్తాం. రాయాలసీమగా ఎడారిగా మారుతుందని ఆలోచించి కృష్ణా జలాలను సీమకు తరలించాలని ఆలోచించింది ఎన్టీఆర్. ఇందులో భాగంగానే తెలుగుగంగ, హంద్రీనీవా, నగరి గాలేరు ప్రాజెక్టులను ఎన్టీఆర్ ప్రారంభించారు. వాటిని పూర్తి చేసేది కూడా ఎన్డీయేనే.నదుల అనుసంధానం చేసి, పోలవరం పూర్తి చేసి గోదావరి నీళ్లను బనకచర్లకు తీసుకెళ్తే గేమ్ ఛేంజర్ అవుతుంది. కియా పరిశ్రమను తీసుకొచ్చేందుకు యేడాదిలోనే గొల్లపల్లి రిజర్వాయర్ పూర్తి చేశాం. కియా రాకతో అనంత జిల్లా ముఖచిత్రం మారిపోయింది. హార్టికల్చర్ అభివృద్ధి చేస్తే మహర్దశ వస్తుంది. అనంతపురానికి బెంగళూరు ఎయిర్ పోర్టు, కర్నూలుకు హైదరాబాద్ ఎయిర్ పోర్టు, చిత్తూరుకు చెన్నై ఎయిర్ పోర్టులు దగ్గరగా ఉన్నాయి...ఈ మూడు అవకాశాలను అభివృద్ధికి ఉపయోగించుకోవచ్చు. సీమలోనూ మంచి రోడ్లు వచ్చాయంటే టీడీపీ హయాంలోనే. ఓర్వకల్లులో ఎయిర్ పోర్టు పెట్టాం. తిరుపతి ఎయిరో పోర్టును విస్తరించి సర్వీసులు పెంచేలా చేశాం. కడప ఎయిర్ పోర్టులో రాత్రి సమయంలోనూ విమానాలు



దిగే అవకాశం కల్పించాం. నాలుగు ఉమ్మడి జిల్లాల్లో నాలుగు ఎయిర్ పోర్టులు ఉన్నాయి. రాయలసీమలో విద్యకు అధిక ప్రాధాన్యం ఇచ్చాం. తిరుపతిని ఎడ్యుకేషన్ హబ్ గా మార్చుతున్నాం. తిరుపతి ఐఐటీ, ఐజర్, కర్నూలులో ట్రిపుల్ ఐటీ, ఉర్దూ యూనివర్సిటీ, అనంతపురంలో సెంట్రల్ వర్సిటీ పెట్టి ఎడ్యుకేషనల్ హబ్ గా మార్చాం. యువగళంలో ప్రకటించిన విధంగా మిషన్ రాయలసీమ హామీలను నెరవేర్చుతాం. హార్టికల్చర్ హబ్ గా మార్చేందుకు 90 శాతం రాయితీతో డ్రిప్ సబ్సిడీ ఇచ్చాం.కానీ గత ప్రభుత్వం దాన్ని కూడా రద్దు చేసింది. మళ్లీ రాయితీతో డ్రిప్ ను రైతులకు అందిస్తాం. గత ప్రభుత్వం రాయలసీమకు చీమంత మేలు కూడా చేయలేదు. తిరుపతి హార్డ్ వేర్ హబ్ గా మారింది టీడీపీ హయాంలోనే. కేంద్రం రెండు ఇండస్ట్రియల్ పార్కులు ఇస్తే వాటిని కర్నూలు జిల్లా ఓర్వకల్లు, కడప జిల్లా కొప్పర్తిలో ఏర్పాటు చేశాం. వీటి అభివృద్ధికి రూ.5 వేల కోట్లు మంజూరయ్యాయి. ఓర్వకల్లును డ్రోన్ హబ్ గా మార్చేందుకు 300 ఎకరాలు కేటాయించాం. కర్నూలును బెస్ట్ సిటీగా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

## ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుపై
# ఐసీసీ అరెస్ట్ వారెంట్


మొదటి పేజీ తరువాయి...

ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహుపై ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్టు అరెస్ట్ వారెంటు జారీ చేసింది. ఆయనతోపాటు మాజీ రక్షణ శాఖ మంత్రి యోఆవ్ గల్లాంపైనా అరెస్ట్ వారెంట్ జారీ అయ్యింది. గాజాలో యుద్ధ నేరాలు, మానవత్వానికి వ్యతిరేక చర్యల ఆరోపణలతో ఈ ఇద్దరిపై ఐసీసీ గురువారం అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతోపాటు మాజీ మంత్రి గల్లాంట్ గాజాలో హత్యలు, హింస, అమానవీయ చర్యలతోపాటు ఆకలిచావుల వంటి యుద్ధ నేరాలకు పాల్పడినట్లు ఐసీసీ ఆరోపించింది. అక్కడి పౌరులకు ఆహారం, నీరు, ఔషధాల సరఫరాపై ఆంక్షలు విధించారని.. దీంతో మానవ సంక్షోభం తీవ్రమవ్వడం వల్ల మరణాలకు దారి తీసిందని తెలిపింది. “ఇజ్రాయెల్‌-పాలస్తీనా ఘర్షణలు: గజాపై వైమానిక దాడులు, హమాస్ కమాండర్‌తోపాటు 20 మంది మృతి “ ఎంతో మంది చిన్నారులు బాధితులుగా మారారని, అక్కడి పౌరులను లక్ష్యంగా చేసుకున్నారనేందుకు తగినన్ని ఆధారాలు గుర్తించామని ఐసీసీ తెలిపింది. అయితే, తనపై ఐసీసీ అరెస్టు వారెంటు జారీ చేయడాన్ని నెతన్యాహు తీవ్రంగా ఖండించారు. అవి అసంబద్ధమైన, తప్పుడు చర్యలని, వాటిని తిరస్కరిస్తున్నట్లు తేల్చి చెప్పారు. గాజాలో ఇజ్రాయెల్ యుద్ధం చేస్తోంది తప్ప మరేమీ లేదని నెతన్యాహు స్పష్టం చేశారు. AD ICC యొక్క ప్రకటన ప్రకారం, అరెస్ట్ వారెంట్లు అక్టోబర్ 8, 2023 నుండి మే 20, 2024 వరకు చేసిన చర్యలకు సంబంధించినవి. నెతన్యాహు మరియు గాలంట్ ఇద్దరూ సహ-నేరస్థులుగా నేరపూరితంగా బాధ్యులని అనుమానించడానికి కోర్టు “సహేతుకమైన కారణాలను” కనుగొంది. వారు ఆకలిని యుద్ధ పద్ధతిగా ఉపయోగించారని మరియు మానవత్వానికి వ్యతిరేకంగా హత్యలు, హింసలు మరియు ఇతర అమానవీయ చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇది ఇలావుండగా, పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఇజ్రాయెల్‌-హమాస్ యుద్ధంతో గాజా స్ట్రిప్‌లో మృతుల సంఖ్య మరింతగా పెరుగుతోంది. యుద్ధం మొదలైనప్పటి నుంచి ఇప్పటివరకు మరణించినవారి సంఖ్య 44 వేలు దాటినట్లు గాజా ఆరోగ్యశాఖ తాజాగా వెల్లడించింది. లక్షా 4 వేల మంది గాయపడినట్లు తెలిపింది. మృతి చెందిన వారిలో సగం మందికిపైగా మహిళలు, చిన్నారులు ఉన్నట్లు పేర్కొంది. మరోవైపు, ఇప్పటివరకు 17 వేల మంది హమాస్ మిలిటెంట్లను మట్టుబెట్టినట్లు ఇజ్రాయెల్ వెల్లడించింది. “‘నగ్నంగా మోకాళ్లపై’... ప్రధానికి షాక్... సిటీ సెంటర్‌లో కలకలం రేపుతోన్న విగ్రహం... “ గతేడాది అక్టోబరులో ఇజ్రాయెల్‌పై హమాస్ మెరుపు దాడి చేసి వందలాది మంది ఇజ్రాయెల్ పౌరులను హతమార్చడంతోపాటు పలువురిని బంధీలుగా చేసుకుంది. ఇప్పటికీ వారిని విడుదల చేయలేదు. దీంతో ఇజ్రాయెల్ ఆ దాడులకు ప్రతీకారంగా దాడులు చేస్తోంది. బందీలను విడిపించాలని కోరుతున్నా.. హమాస్ నుంచి స్పందన రాకపోవడంతో ఇజ్రాయెల్ మరింతగా భీకర దాడులకు పాల్పడుతోంది.

# ఆరు నెలల్లో భూకబ్జా కేసుల విచారణ పూర్తి

మొదటి పేజీ తరువాయి...

కల్పించామన్నారు. ఈ యాక్ట్‌లో జ్యుడీషియరీ పవర్ అంతా తీసేశారని తెలిపారు. సివిల్ జడ్జిల అధికారాలను రెవెన్యూ అధికారులకు ఇచ్చారని.. ఎవరినైనా ల్యాండ్ టైట్లింగ్ ఆఫీసర్లుగా పెట్టుకునేలా చట్టాన్ని తెచ్చారని పేర్కొన్నారు. నోటీసు ఇవ్వకుండా భూ యజమాని పేరు మార్చేలా చట్టం తీసుకొచ్చారని కింది స్థాయి కోర్టుల్లో ఫిర్యాదులకు తావు లేకుండా నేరుగా హైకోర్టుకు వెళ్లే పరిస్థితి కల్పించారని సీరియస్ అయ్యారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేశామన్నారు. గ్రామాలు, పట్టణాలు సహా ఎక్కడైనా సరే భూమి కబ్జా చేస్తే ఈ చట్టం వర్తిస్తుందని వ్యాఖ్యానించారు. కొత్త చట్టం ప్రకారం భూ కబ్జా చేసినా, కబ్జాకు ప్రయత్నించినా, బెదిరించినా శిక్షకు గురవుతారని హెచ్చరించారు.



ఎవరైనా కేసు పెడితే భూ కబ్జాదారుడే నిరూపణ చేసుకోవాలని స్పష్టం చేశారు. భూ కబ్జా చేస్తే 10 నుంచి 14 ఏళ్లు జైలు శిక్ష విధించేలా చట్టం తెచ్చామని అన్నారు. భూకబ్జా కేసుల విచారణ కోసం పబ్లిక్ ప్రాసిక్యూటర్లను పెడుతున్నామన్నారు చంద్రబాబు. ఎక్కడికక్కడ ప్రత్యేక కోర్టులు పెట్టి 6 నెలల్లో విచారణ పూర్తి చేసి కబ్జాదారులపై శిక్ష విధించేలా చట్టం తీసుకొచ్చామని వివరించారు. పోలీసు వ్యవస్థ గురించి కూడా ముఖ్యమంత్రి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కొంతమంది సీనియర్ అధికారులు ఇష్టానుసారం వ్యవహరిస్తూ పోలీసు వ్యవస్థకు మచ్చ తెచ్చారని మండిపడ్డారు. ఇలాంటి వారిని సస్పెండ్ చేశామని చెప్పుకొచ్చారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని ఇష్టానుసారం ప్రవర్తిస్తే ఎవ్వరినీ ప్రభుత్వం ఉపేక్షించదని వార్నింగ్ ఇచ్చారు. ‘తల్లిని, చెల్లిని దూషించినా గత సీఎం పట్టించుకోలేదు. షర్మిలపై వర్రా రవీందర్‌రెడ్డి చేసిన పోస్టులు నా నోటితో నేను చెప్పలేను. అసెంబ్లీలో ఉచ్చరించడానికి కూడా వీల్లేని విధంగా పోస్టులు పెట్టారు. వర్రా రవీందర్‌రెడ్డి పేరుతో వేరేవాళ్లు పోస్టులు పెట్టారని జగన్ అంటున్నారు. జగన్ ఇంకా అతన్ని ఎందుకు వెనకేసుకొస్తున్నారు. అవినాష్‌రెడ్డిపై కూడా కేసు పెట్టాలని షర్మిల చెబుతున్నారు. డిప్యూటీ సీఎం, హోం మంత్రిపై కూడా అసభ్య పోస్టులు పెట్టారు. ఆడబిడ్డలపై ఇష్టానుసారంగా పోస్టులు పెట్టిస్తున్నారు. గత ప్రభుత్వం ఏపీ డిజిటల్ కార్పొరేషన్ ఏర్పాటు చేసింది. అందులో వైకాపా వాళ్లనే ఉద్యోగులుగా నియమించారు. వారిచేత అసభ్యంగా పోస్టులు పెట్టించారు. గత ఐదేళ్లలో దేశంలో ఎక్కడ గంజాయి దొరికినా దాని మూలాలు ఏపీలోనే. గతంలో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడితే.. తెదేపా కార్యాలయంపై దాడి చేశారు. గతంలో గంజాయి నియంత్రణకు చర్యలు తీసుకోలేదు. రాష్ట్రంలో ఏ నేరం జరిగినా దాని వెనుక గంజాయి బ్యాచ్ ఉంటుంది. గతంలో నాసిరకం మద్యం విక్రయించడం వల్ల గంజాయికి అలవాటుపడ్డారు. విద్యా సంస్థల ప్రాంగణాల్లోకి కూడా గంజాయి, డ్రగ్స్ చేరాయి. అన్ని వ్యవస్థలను కంట్రోలు చేస్తాం కానీ, గంజాయి కట్టడి చేసేందుకు సమయం పడుతుందని ఎన్నికల ముందే చెప్పాను‘ అని చంద్రబాబు అన్నారు. ‘ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా.. రాజ్యాంగ విరుద్ధంగా ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ తెచ్చారు. సివిల్ జడ్జి అధికారాలన్నీ రెవెన్యూ ఉద్యోగులకు ఇచ్చారు. సీఎం అయ్యాక తొలి సంతకం ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దుపైనే పెట్టాను. రాజకీయ ముసుగులో నేరాలు చేసే వాళ్లను చట్టం ముందు దోషులుగా నిలబెడతాం. ఇష్టానుసారం చేయాలనుకుంటే విరీ ఆటలు సాగవు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పరిరక్షించడమే ఈ ప్రభుత్వ లక్ష్యం‘ అని సీఎం స్పష్టం చేశారు. పోలీసులు ప్రజాహితం కోసం పనిచేయాలని చంద్రబాబు సూచించారు. పోలీసు వ్యవస్థను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 6,100 మంది పోలీసు కానిస్టేబుళ్లను నియామకం చేస్తామన్నారు. పోలీసు ఫోర్స్ ఆధునికీకరణ కోసం రూ.61 కోట్లను రిలీజ్ చేశామన్నారు. రూ.99 కోట్లు కేంద్రం నుంచి తీసుకొస్తున్నామని పేర్కొన్నారు. గతంలో సీఎం టూర్లకు ప్రైవేటు వావానాలను బలవంతంగా కబ్జా చేసి అప్రతిష్ట తెచ్చారని దుయ్యబట్టారు చంద్రబాబు. తమ సర్కారు పోలీసులకు 2,812 కొత్త వాహనాల కోసం రూ.280 కోట్లు నిధులు మంజూరు చేసిందన్నారు. పోలీసు సంక్షేమం కోసం రూ.20 కోట్లను విడుదల చేశామన్నారు. పోలీసు అమరవీరులను స్మరించుకు నేందుకు రాజధానిలో ఐదు ఎకరాల భూమి కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఫోరెన్సిక్ ల్యాబ్‌లను కూడా ఏర్పాటు చేసి పటిష్టపరుస్తామని వివరించారు చంద్రబాబు. ఎంతటి వారైనా సరే తప్పు చేయాలంటే భయపడేలా పోలీసు వ్యవస్థను తీర్చిదిద్దుతామని వ్యాఖ్యానించారు.

## అదానీ దోపిడీలో బడే భాయ్ వాటా ఎంత?

మొదటి పేజీ తరువాయి...

పౌం సోలార్ పవర్ ప్లాంట్ ఒప్పందాలను పొందేందుకు భారత ప్రభుత్వ అధికారులకు 265 మిలియన్ డాలర్ల లంచాలు ఇవ్వ జూపినట్లుగా ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. అమెరికాతో పాటు ఇంటర్‌నేషనల్ ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చి నిధులను సమీకరించేందుకు కంపెనీ ప్రయత్నించారని అభియోగాలు మోపారు.అదానీ గ్రీన్ ఎనర్జీలో అక్రమ మార్గాల ద్వారా కంపెనీ మూడు బిలియన్ డాలర్లకుపైగా రుణాలు, బాండ్లను సేకరించినట్లుగా న్యూయార్క్ ప్రాసిక్యూటర్లు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ మరో సివిల్ కేసు నమోదు చేసింది. యూఎస్ సెక్యూరిటీ చట్టాలను ఉల్లంఘించి అదానీ గ్రీన్ ఎనర్జీ అమెరికా ఇన్వెస్టర్ల నుంచి 175 మిలియన్ డాలర్లకుపైగా సేకరించినట్లుగా ఆరోపించింది. ఈ వ్యవహారంపై దర్యాప్తు జరిపి జరిమానాతో పాటు కంపెనీపై ఆంక్షలు విధించాలని రెగ్యులేటర్ కోరింది. సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శనాస్త్రాలు సంధించారు. విద్యార్థులకు పరిశుభ్రమైన ఆహారం అందించలేని రేవంత్ మహిళలను కోటీశ్వరులను చేస్తాడట అంటూ మండిపడ్డారు. రోజుకో గురుకుల పాఠశాలలో ఆహారం వికటించి విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నడూ లేనిది గురుకుల పాఠశాలల్లో ఇప్పటి వరకు 40 మందికి పైగా విద్యార్థులు మరణించారని చెప్పారు. పిల్లలు పిట్టల్లా రాలుతుంటే దిద్దుబాటు చర్యలు తీసుకోకుండా వేదికల మీదికెక్కి పిట్టలదొర మాటలు చెబుతున్నాడని విమర్శించారు. తల్లికి బువ్వ పెట్టనోడు చిన్నమ్మకు బంగారు గాజులు చేయించాడట అని ఎద్దేవా చేశారు. దవాఖానల్లో విద్యార్థులు, చెరసాలలో రైతన్నలు, ఆందోళనలో నిరుద్యోగులు జాగో తెలంగాణ అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## డిసెంబర్ 9 నుండి
# అసెంబ్లీ సమావేశాలు

హైదరాబాద్ నవంబర్21(నిఘా న్యూస్): తెలంగాణ అసెంబ్లీ సమావేశాలపై ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. డిసెంబర్ 9వ తేదీ నుంచి శాసనసభ సమావేశాలు ప్రారంభం కానున్నాయని ప్రభుత్వం వెల్లడిరచింది సమావేశాల్లో పలు కీలక చట్టాల ఆమోదానికి రేవంత్ సర్కారు సన్నద్ధం చేస్తోంది. ఆర్ఓఆర్ చట్టాన్ని ఆమోదించాలని చూస్తోంది. రైతు, కులగణన సర్వేపై కూడా సమావేశాల్లో చర్చించే అవకాశం కనిపిస్తోంది. అసెంబ్లీ సమావేశాలతో పాటు మంత్రివర్గ విస్తరణ విరీద కూడా ప్రభుత్వం ఫోకస్ పెట్టిందని తెలుస్తోంది. డిసెంబర్ 7వ తేదీతో రేవంత్ సర్కార్ ఏడాది కాలం పూర్తి చేసుకోనుంది. దీంతో మంత్రివర్గ విస్తరణ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిసింది. అయితే మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల తర్వాతే మంత్రివర్గ విస్తరణ ఉంటుందని వినిపిస్తోంది. కానీ ఆలోపే మంత్రివర్గాన్ని విస్తరించేందుకు కసరత్తు జరుగుతోందని కూడా సమాచారం అందుతోంది. మరోవైపు పంచాయతీ ఎన్నికలపై కూడా ప్రభుత్వం కసరత్తు చేస్తోందని తెలుస్తోంది. త్వరలో స్థానిక ఎన్నికలు నిర్వహించాలని భావిస్తోంది. పంచాయతీ ఎన్నికలకు ముందే ఆసరా పెన్షన్, రైతు భరోసా పథకం కింద ఇచ్చే మొత్తాన్ని పెంచేందుకు రేవంత్ సర్కారు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఎలక్షన్స్‌కు ముందు పెన్షన్, రైతు భరోసాను పెంచితే ప్రభుత్వానికి మంచి పేరుతో పాటు పార్టీకి మైలేజీ వస్తుందని భావిస్తున్నారట. అసెంబ్లీ సమావేశాలు, పంచాయతీ ఎన్నికల విరీద ఫోకస్ పెట్టిన సీఎం రేవంత్, అందుకు అనుగుణంగా కులగణను చేపట్టారు. మరోవైపు కొండపోచమ్మ సాగర్ దగ్గరలోని మాజీ మంత్రి హరీష్ రావు ఫామ్‌హౌస్‌పై విచారణ జరిపించాలని నిర్ణయించారు. గత పదేళ్లలో కెసిఆర్ ప్రభుత్వం చేసిన అవినీతికి సంబంధించి అసెంబ్లీలో వాడీవేడీ చర్చకు ప్రభుత్వం సిద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది.

# జగన్ రెడ్డీ.. బీ కేర్ ఫుల్

అమరావతి నవంబర్ 21 (నిఘా న్యూస్): ఏపీకి చెందిన రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్ ఏబీ వెంకటేశ్వరరావు అంటే తెలియని వారే ఉండరు. వైసీపీ ప్రభుత్వ హయాంలో తన ఉద్యోగంకై న్యాయస్థానాల్లో పోరాటం చేసి, చివరగా రిటైర్డ్ అయ్యే రోజు బాధ్యతలు చేపట్టి, సాయంత్రం పదవీ విరమణ పొందిన అధికారిగా ఏబీ వెంకటేశ్వరరావు సంచలనం సృష్టించారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే, తనను కక్షపూరితంగా వేధించిందన్నది ఏబీ వెంకటేశ్వరరావు ఆరోపణ.అయితే నాటి వైసీపీ ప్రభుత్వం పైనే ధిక్కార స్వరం వినిపించి, చివరకు న్యాయస్థానం ద్వారా ఉద్యోగ బాధ్యతలు చేపట్టి, అదే రోజు ఏబి వెంకటేశ్వరరావు పదవీ విరమణ పొందారు. తాజాగా రిటైర్డ్ పోలీస్ అధికారి ఏబి వెంకటేశ్వరరావును ఉద్దేశించి మాజీ సీఎం జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో జగన్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు కక్షపూరితంగా వ్యవహరిస్తూ వైసీపీ సోషల్ మీడియా యాక్టివిస్టులను అరెస్టు చేసేలా పోలీస్ శాఖను ప్రయోగిస్తున్నారన్నారు.ఈ అరెస్టులపై సీఎం చంద్రబాబుకు సలహాలు ఇచ్చేందుకు ముగ్గురు రిటైర్డ్ ఐపీఎస్ అధికారులు, నిరంతరం సీఎం సచివాలయంలో తిష్ట వేసి ఉంటున్నారని ఆరోపించారు. అలాగే ఏబీ వెంకటేశ్వరరావు, ఆర్పీ ఠాకూర్, యోగానంద్ పేర్లను ఉచ్చరించి ఏక వచనంతో జగన్ సంభోదించారు. ఈ ముగ్గురు రిటైర్డ్ అధికారులు అన్ని జిల్లాలలో, వైసీపీ నేతల చిట్టాను ఇంటెలిజెన్స్ విభాగం ద్వారా తెప్పించుకుని పక్కా ప్రణాళికతో అరెస్టుల పర్వం సాగిస్తున్నట్లు ఆరోపించారు. జగన్ చేసిన ఆరోపణలపై రిటైర్డ్ పోలీస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు స్పందించారు. తన ట్విట్టర్ ఖాతా ద్వారా మిస్టర్ జగన్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకో మాట సరి చేసుకో. భాష సరిచూసుకో అంటూ కౌంటర్ ఇచ్చారు. ఒకసారి ప్రజలు విశ్వాసం కోల్పోయినా.. ఒకసారి నోరు జారినా, తిరిగి వాటిని ఎన్నటికీ పొందలేరని, నీలా కుసంస్కారంతో నేను మాట్లాడను అంటూ అలాగే తెర వెనుక భాగోతాలు నడపను అంటూ రిప్లై ఇచ్చారు. అలాగే నేనేంటో తలవంచని నా నైజం ఏమిటో గడిచిన ఐదేళ్లలో నువ్వే చూశావ్.బి కేర్ ఫుల్ అంటూ ఆయన హెచ్చరించారు. ఏబీ వెంకటేశ్వరరావు ఇచ్చిన హెచ్చరికలపై మాజీ సీఎం జగన్ ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి.

## అల్వాల్ సమస్యలపై జెడ్సి ని కలిసిన ఎమ్మెల్యే



**మల్కాజిగిరి, నవంబర్ 21 (నిఘా న్యూస్):** అల్వాల్ సర్కిల్ పరిధి కాలనీల్లో దీర్ఘ కాలంగా ఉన్న సమస్యలపై స్థానిక ప్రజలు, డివిజన్ కార్పొరేటర్ల తో కలిసి కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్ ను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కలిసారు. సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. మచ్చబోల్లారం డివిజన్ పరిధిలో ఏడు కాలనీల డ్రైన్ ఔట్లెట్ సమస్య శ్రీదామ్ కాలనీ,మడికట్ల బస్తీ వరద నీటి సమస్య, అల్వాల్ ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ లైబ్రరీ ఏర్పాటు చేయాలని, మూడు డివిజన్లకు సంబంధించి ఇదివరకే ఎమ్మెల్యే పంపించిన ప్రతిపాదనలను మంజూరు చేయించాలని ఈ సందర్భంగా కమిషనర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శాంతి రెడ్డి, సబితా గౌడ్, లక్ష్మణ్ గౌడ్, దోలి రమేష్, శరణగిరి, పవన్ ప్రశాంత్ రెడ్డి సతీష్ సురేష్ తదితరులు ఉన్నారు.

## మల్కాజిగిరిలో సీఎంఆర్ఎఫ్ అందజేత



**మల్కాజిగిరి, నవంబర్ 21 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలో వైద్య చికిత్స కోసం సీఎం రిలీఫ్ ఫండ్స్ కు దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేశారు. గురువారం క్యాంపు కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. వినాయక నగర్ డివిజన్ కు చెందిన రమణయ్య కు 32 వేలు యాదమ్మ కు 24 వేలు వసంత లక్ష్మీ 17500, రూపాయల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో బద్దం పరశురామ్ రెడ్డి, చందు, సూరి, బాలకృష్ణ, ఫరీద్ శ్రీనివాస్ తదితరులున్నారు.

## ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి




**నాచారం, నవంబర్ 21 (నిఘా న్యూస్):** డిసెంబర్ 7వ తేదీన రాష్ట్ర ఆటో బంద్ ఆటో జేఏసీ పిలుపు ఫ్రీ బస్సు పథకం తీసుకొచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లు ఉపాధి కోల్పోయి ఆత్మహత్య చేసుకుంటుంటే కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం పూర్తి చేసుకొని సంబరాలు చేసుకుంటుంది. కావున దీని ద్వారా నిరసనగా ఆటో కార్మికులు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ సభలో ఆటో డ్రైవర్లను హేళన చేస్తూ మాట్లాడడం ఆటో డ్రైవర్లను అవమానించడమే అని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన ఆటో డ్రైవర్ల సదస్సులో మాట్లాడిన బిఆర్టియు ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వేముల మారయ్య కార్యక్రమంలో ఏఐటిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి వెంకటేశం సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు శ్రీకాంత్, ఐ ఎఫ్ టు యు రాష్ట్ర అధ్యక్షులు వి. ప్రవీణ్ హైదరాబాద్ ఓనర్ అసోసియేషన్స్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు ఎండి సలీం టిపిడియు ప్రధాన కార్యదర్శి ఏ సత్తిరెడ్డి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన భారసా రాష్ట్ర ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు, ఏఐటిసి ట్రాన్స్పోర్ట్ రంగం అధ్యక్షులు సివి బోసు నాయకులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ లో అవినీతిపై సర్వే

### యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఆధ్వర్యంలో నిర్వహణ



**సికింద్రాబాద్, నవంబర్ 21 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ అధికారుల అవినీతి, నాయకుల పనితీరుపై యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ రాష్ట్రవ్యాప్తంగా సర్వే నిర్వహిస్తోంది. అందులో భాగంగా హైదరాబాద్ సికింద్రాబాద్ ప్రాంతంలో గురువారం పలు ఏరియాల్లో సర్వే నిర్వహించినట్లు యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లినప్పుడు అధికారుల ప్రవర్తన ఏలా ఉంది. లంచం కోసం ఎక్కువగా పీడించే ప్రభుత్వ శాఖలు ఏవి. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కొత్త ప్రభుత్వం పనితీరు ఏలా ఉంది అనే పలు అంశాలపై ప్రజల అభిప్రాయాన్ని సేకరిస్తోంది. అందులో భాగంగా సోమవారం వారాసిగూడలో ప్రజలు, విద్యావేత్తలచే ఆన్లైన్ ద్వారా సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ కార్యదర్శులు కొన్నే దేవేందర్, కోమటి రమేష్ బాబు, సభ్యులు ఇబ్రహీం, రమేష్ యాదవ్, సయ్యద్ నబీ, అశోక్, మహేష్, హుస్సేన్, ఖలీల్, నరేష్, ఆర్.రమేష్, సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభం

### జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**సంగారెడ్డి, నవంబర్ 21 (నిఘా న్యూస్):** పాఠశాల విద్యాశాఖ సంగారెడ్డి ఆధ్వర్యంలో మూడు రోజులపాటు జరగబోయే జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన జిల్లా స్థాయి ఇన్స్పైర్ అవార్డుల ప్రదర్శన జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ప్రారంభించారు. ఈ సంధర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్, గణిత శాస్త్రాలను ఆసక్తిగా అధ్యయనం చేయాలన్నారు. మార్కుల కోసం కాకుండా, జ్ఞానం కోసం చదవడం ద్వారా మీరు ఉన్నత శిఖరాలకు చేరుకోగలరన్నారు. అనంతరం ఎగ్జిబిట్ల విశేషాలు జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. 850 ఎగ్జిబిట్లు వివిధ పాఠశాలల నుంచి ఈ ప్రదర్శనకు వచ్చాయన్నారు. ఇన్స్పైర్ అవార్డుల కోసం 95 ఎగ్జిబిట్లు పాల్గొన్నాయన్నారు. ఇందులోఅత్యుత్తమంగా ఉన్న 30 ప్రదర్శనలు రాష్ట్రస్థాయికి ఎంపిక చేయబడతాయని తెలిపారు. ఈ ఏడాది ప్రధాన అంశం సైన్స్ అండ్ టెక్నాలజీ ఫర్ సస్టైనబుల్ ఫ్యూచర్. ప్రదర్శనలో ప్రతిపాదిత ఉపాంశాలు ఉన్నాయన్నారు. రవాణా కమ్యూనికేషన్, వ్యర్థాల నిర్వహణ ఆహారం, ఆరోగ్యం, పరిశుభ్రత, సహజ వ్యవసాయం, విపత్తుల నిర్వహణ గణిత నమూనాలు ఆలోచనలు, వనరుల నిర్వహణ, ప్రధనజిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభంగా ఉన్నాయని తెలిపారు. ఈకార్యక్రమంలో



శాంతి కుమారి, ప్రిన్సిపాల్, సంగారెడ్డి మహిళా డిగ్రీ కాలేజ్ సుబ్రతో, నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ సభ్యుడు సిద్ధారెడ్డి, జిల్లా సైన్స్ అధికారి లింభాజీ, నోడల్ అధికారి విద్యాసాగర్, సంగారెడ్డి మండల విద్యాధికారి జాకీర్ హుస్సేన్, కోహిర్ మండల విద్యాధికారి మీడియా కన్వీనర్ జాకీర్ హుస్సేన్ సాల్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు

### మల్కాజిగిరి నుండి జిల్లా పోటీలకు ఎంపికైన విద్యార్థులు

**మల్కాజిగిరి, నవంబర్ 21 (నిఘా న్యూస్):** జన విజ్ఞాన వేదిక మల్కాజిగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల పరిధిలో గల ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు చెకుముకి మండల స్థాయి టెస్టును గురువారం జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన జన విజ్ఞాన వేదిక మేడ్చల్ జిల్లా కోశాధికారి జెన్నీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో చెకుముకి సైన్ సంబరాలు నిర్వహిస్తున్నామని ఈ సంబరాల్లో పాల్గొంటున్న అన్ని పాఠశాల యాజమాన్యాలకు, విద్యార్థులకు శుభాకాంక్షలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు శివప్రసాద్ మాట్లాడుతూ టాలెంట్ టెస్టులు విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వారిలో దాగివున్న ప్రజ్ఞా పాటవాలను వెలికి తీయడానికి ఉపయోగపడుతుందని వారు తెలియజేశారు. ప్రతి ఒక్క విద్యార్థి తన శక్తి సామర్థ్యాలకు అనుగుణంగా వారు ఆసక్తిగల రంగాలను ఎంచుకుని వారు ఆ రంగంలో ఉన్నత స్థితికి చేరుకోవాలనే స్ఫూర్తిని కల్పించడమే ఈ చెకుముకి టాలెంట్ టెస్ట్ ముఖ్య ఉద్దేశమని వారు తెలియజేశారు. నేటి విద్యా వ్యవస్థ ర్యాంకులు మార్కులు ప్రాతిపదికన చూడడంతో విద్యార్థుల్లో మానసిక వత్తిడులు పెరుగుతున్నాయని ఒక్క మార్కు రెండు మార్కులు తక్కువ వస్తే నే ఆత్మహత్యలకు పాల్పడే అనేక ఘటనలు మనం చూశాం. ఈ వత్తిడిని తగ్గించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని తదనుగుణంగా ప్రతి ఒక్కరూ ప్రయత్నం చేయాలని వారు కోరారు. అనంతరం ఈ మండల స్థాయిలో ప్రైవేటు పాఠశాలల నుండి ప్రొఫైల్స్




గార్డెన్ హై స్కూల్, దుర్గా భవాని హై స్కూల్, కృష్ణవేణి టాలెంట్ హై స్కూల్, ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం పాఠశాలల నుంచి మల్కాజిగిరి బాలుర ప్రభుత్వ పాఠశాల, తెలంగాణ ముస్లిం మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్, బాలికల ప్రభుత్వ పాఠశాల, ప్రభుత్వ తెలుగు మీడియం నుండి బాలుర ప్రభుత్వ పాఠశాల, మల్కాజిగిరి బాలికల ప్రభుత్వ పాఠశాలలు డిసెంబర్ ఒకటిన సుందర్ అకాడమీ కొంపల్లి లో జరిగే జిల్లా స్థాయికి ఎంపికైనట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.వెంకట రమణ జన విజ్ఞాన వేదిక నాయకులు మురళీమోహన్, శ్రీపాద వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తండ్రి అంత్యక్రియలు నిర్వహించిన తనయ

**మధిర, నవంబర్ 21 (నిఘా న్యూస్):** కంటే కూతురునే కనాలి రా అంటారు పెద్దలు కొడుకులు ఉన్నా వారి చేత ఆదరణకు నోచుకోని తల్లిదండ్రులు సైతం కూతురు ఆదరణ పొందుతూ జీవనం సాగించే దృశ్యాలు మనం చూస్తూ ఉంటాం. అయితే తండ్రి మృతి చెందితే కుమారులు లేకుంటే,కుమార్తెలే ఆ భాధ్యతలను నెరవేర్చే ఘటనలు అరుదు. అదే తరహాలో ఓ కుమార్తె ,తన తండ్రి మృతి చెందగా అంత్యక్రియలు నిర్వహించి, తన బాధ్యతను తీర్చుకుంది కంటే కూతుర్నే కనాలి రా%ొ%అంటూ సమాజానికి ఆదర్శంగా నిలిచిన సంఘటన మధిర మున్సిపాలిటీ మడుపల్లిలో గురువారం చోటు చేసుకుంది. మడుపల్లి గ్రామానికి చెందిన గుండాల ఏడుకొండలు (64)కు ముగ్గురు కుమార్తెలు. కుమారులు లేరు. అయితే వారి ముగ్గురికి వివాహం చేశారు. గత కొద్ది



రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఏడుకొండలు గురువారం కన్ను మూశారు. తన తండ్రి మృతి చెందినట్లు సమాచారం అందుకున్న కుమార్తెలు ఇంటికి చేరుకుని,తండ్రి మృతదేహం పై పడి భోరున విళపించారు. అనంతరం అంత్యక్రియలు నిర్వహించాల్సిన సమయం ఆసన్నమైంది. అయితే కుమారులు లేక పోవడంతో ఏడుకొండలు పెద్ద కుమార్తె ఏసుమని అంత్యక్రియల బాధ్యతను తానే తీసుకుంది. ఈ నేపథ్యంలో తన తండ్రి ఏడుకొండలకు శాస్త్రోక్తంగా అంత్యక్రియలను తన చెల్లెల్లు వెంకటరమణ, ఉషారాణి,కుటుంబ సభ్యుల సహకారంతో నిర్వహించింది. తన తండ్రి అంతిమయాత్రకు ముందు నడుస్తున్న కుమార్తెలను చూసిన పలువురు అందుకే కంటే కూతుర్నే కనాలి రా అని పెద్దలు అంటారంటూ తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు.

# బొట్ల వనపర్తిలో ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గం

**ధర్మపురి, నవంబర్ 21 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం ధర్మారం మండల గౌరవ అధ్యక్షులు గాజుల లక్ష్మణ్,మండల అధ్యక్షులు మద్దునాల మల్లేశం,ప్రధాన కార్యదర్శి సాతరాజుల సుమన్ ఆధ్వర్యంలో ధర్మారం మండలం బొట్లవనపర్తి గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా రెడపాక శ్రీనివాస్,రెడపాక పెద్ద పోశయ్య అధ్యక్షులుగా బెక్కం శ్రీనివాస్ ఉపాధ్యక్షులు రెడపాక ప్రశాంత్,రెడపాక రాజు,ప్రధాన కార్యదర్శి,రెడపాక నర్సింగం,కోశాధికారి కొండ్రా బాపు,కార్యదర్శి ఎనగందల అజయ్,ప్రచార కార్యదర్శి కొండ్ర రాజేందర్,సలహాదారులుగా రెడపాక పోశం,రెడపాక నర్సయ్య,అధికార ప్రతినిధి రెడపాక లక్ష్మణ్. కల్లపల్లి రాజయ్య, ముఖ్య సలహాదారులుగా కల్లెపల్లి లింగయ్య, రెడపాక లక్ష్మణ్, కార్యవర్గ సభ్యులు రెడపాక కుమార్,రోషన్,లక్ష్మణ్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మద్దునాల మల్లేశం, ప్రధాన కార్యదర్శి సుమన్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన



తీర్పును అసెంబ్లీలో స్వాగతిస్తూ మొదటి రాష్ట్రంగా ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ చేస్తా అన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట నిలబెట్టుకోవాలన్నారు. లేనిచో మాదిగలు మరో ఉద్యమంకి సిద్ధం కావాలని కోరారు. మాదిగ, మాదిగ ఉపకులాల హక్కులు,బలోపేతం కోసం పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# వికలాంగురాలికి కుట్టు మిషన్ అందజేత

**పెబ్బేరు, నవంబర్ 21 (నిఘా న్యూస్):** పెబ్బేరు మండలంలోని యాపర్ల గ్రామానికి చెందిన మాల మహేశ్వరికి మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి ఆర్థిక సహాయం తో గురువారం కుట్టు మిషన్ ను అందజేశారు. వివరాల్లోకి వెళితే యాపర్ల గ్రామానికి చెందిన మాల మహేశ్వరికి గ్రహణమొర్రి చెవులు సరిగ్గా వినపడవు, అదేక్రమంలో మాటలు సరిగ్గా రావు. తన పెన్షన్ డబ్బులలో నెలకు వేయి రూపాయలు ఇస్తామని కుట్టుమిషను యిప్పించమని స్థానికంగా ఉన్న ఓ పాత్రికేయుడిని అడిగింది. ఇట్టి విషయం తెరాస యువ నాయకుడు వడ్డే రమేష్ దృష్టికి తీసుకొచ్చారు. మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించి ఆర్థిక సాయం అందించారు.యాపర్ల మాజీ సర్పంచ్ ఆనంద్, అడ్వకేట్




కిషోర్ కుమార్ రెడ్డి లు కుట్టుమిషన్ ను మహేశ్వరికి అందించారు. ఈ కార్యక్రమంలో మద్దిలేటి, మునిస్వామి, రామకృష్ణ, గోఖారి, రవి గౌడ్, అంజి, బాలకృష్ణ, రాముడు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు ప్రారంభించిన కార్పొరేటర్



**ముసారాంబాగ్, నవంబర్ 21 (నిఘా న్యూస్):** డివిజన్ పరిధిలో సమస్యను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని ముసారాంబాగ్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి అన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని కృష్ణ నగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్, బోర్ వెల్ తదితర సివిల్ వర్క్ పనులను కార్పొరేటర్ ప్రారంభించారు. త్వరగా పనులు ప్రారంభించి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సకాలంలో పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు.

## ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**ధర్మపురి, నవంబర్ 21 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలము నంది మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను బుధవారం రోజున పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) డి.వేణు పరిశీలించారు. రోగులకు మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. మండలంలోని వీ సేవ కేంద్రాలను తనిఖీ చేసి




అనంతరం పత్తిపాక వ్యవసాయ సహకార సంఘం ధాన్యం కొనుగోలు కేంద్రంలను సందర్శించినారు. వడ్లు కొనుగోలులో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. అదనపు కలెక్టర్ వెంట తహశీల్దార్ ఎం.డి. అరిఫుద్దిన్, గిర్దావర్,సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరా నెహ్రూ నగర్ లో.. అభివృద్ధి పనులు ప్రారంభం

### ప్రజల మౌలిక వసతుల కల్పనకు కృషి

### కార్పొరేటర్ మేకల సునీత యాదవ్



**మల్కాజిగిరి, నవంబర్ 21 (నిఘా న్యూస్):** గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత యాదవ్ అన్నారు. మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి సహకారంతో ఇందిరా నెహ్రు నగర్ కాలనీలలో సుమారు 66 గల్లీలకు సుమారు 15 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన మెట్ల ఆధునికీకరణ పనులు జరుగుతున్నాయి. ఆధునికీకరణ పనులను గురువారం స్థానిక కార్పొరేటర్ మేకల సునీత యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రేటర్ లోనే అతిపెద్ద మురికివాడైన ఇందిరా నెహ్రూ నగర్ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఈసందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నేత మేకల రాము యాదవ్ స్థానిక మహిళ నాయకులు కార్యకర్తలు బస్తివాసులు తదితరులు పాల్గొన్నారు.

## రఘువంశి గ్రూపు కంపెనీని ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు




**హైదరాబాద్, నవంబర్ 21 (నిఘా న్యూస్):** ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్, ఆయిల్ అండ్ గ్యాస్, వైద్య రంగాలకు సంబంధించి అత్యాధునిక హైప్రెసిషన్, లైఫ్ క్రిటికల్ ఉత్పత్తులను తయారు చేస్తున్న హైదరాబాద్‌కు చెందిన రఘువంశీ గ్రూప్ హైదరాబాద్ నగరంలో అత్యాధునిక కర్మాగారానికి శ్రీకారం చుట్టింది. తెలంగాణ ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు శంకుస్థాపన చేశారని రఘువంశీ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ వంశీ వికాస్ గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ లో రూ.300 కోట్లతో రఘువంశీ ఏరోస్పేస్ గ్రూప్ ఈ కొత్త కేంద్రంలో ప్రత్యేకంగా ఆర్ అండ్ డీ, అసెంబ్లింగ్, ఉత్పత్తి మాత్రమే సెప్టెంబర్-25 నాటికి అందుబాటులోకి తీసుకు వస్తున్నామన్నారు. కేంద్రం 8 ఎకరాల్లో అత్యాధునిక సౌకర్యాలు, రానున్న మూడేళ్లలో 2 వేల మందికి ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు. ఇటీవలే యూకేకు చెందిన పీఎంసీ గ్రూప్ ను రఘువంశీ గ్రూప్ కొనుగోలు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఐఐసీ వీసీ, ఎండీ డాక్టర్ ఇ.విష్ణువర్ధన్ రెడ్డి, తెలంగాణ ఏరోస్పేస్, డిఫెన్స్ డైరెక్టర్ ప్రవీణ్ పిఏ పాల్గొన్నారు.



దంత వైద్యురాలు అఖిల నిశ్చితార్థం లోహిత్ తో తాండూరు పట్టణ కేంద్రంలోని దుర్గా గ్రాండ్యూర్ హోటల్లో చర్చ్ ఫాదర్ సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు. చర్చ్ పాస్టర్లు ప్రార్థనలు చేసి దీవెనలు అందించారు.

*-తాండూరు, నవంబర్ 21 (నిఘా న్యూస్):*

## సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

### కార్పొరేటర్ రజిత రెడ్డి



**ఉప్పల్, నవంబర్ 21 (నిఘా న్యూస్):** సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రజిత రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి అర్హులందరికీ కూడా సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్టుగా తెలిపారు. ఉప్పల్ సర్కిల్లోని ఉప్పల్, చిలుకానగర్, రామంతాపూర్ ప్రాంతాలకు చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం రజిత పరమేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి తుమ్మల దేవి రెడ్డి ఆగం రెడ్డి మంచాల రఘు, అసలాం, మాశెట్టి రాఘవేందర్ పూజారి హనుమంత్ ఆనంద్ ప్రభు మంద సుమన్ రెడ్డి బజారు నవీన్ గౌడ్ రంగుల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రామంతపూర్ లో మత్స్యకారుల దినోత్సవం



**రామంతాపూర్, నవంబర్ 21 (నిఘా న్యూస్):** ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం పురస్కరించుకొని గురువారం రామంతపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బుర్ర మహేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సంఘం వద్ద ముదిరాజ్ ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యకారులను ఆర్థికంగా ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో మత్స్యకారుల జీవితాలు దుర్భరంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ఎన్నికల సమయంలో ముదిరాజులకు హామీలు ఇచ్చి అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రామంతపూర్ ముదిరాజ్ సంఘం ప్రతినిధులు షోటా మురళి, జి.సురేష్, చందు, శ్రీనివాస్, రాజ్ పాల్, శంకరయ్య, జి.మనోహర్ ముదిరాజ్, హనుమంతు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి జ్ఞాపకార్థం బుక్కులు పెన్నుల పంపిణీ



**ముస్తాబాద్, నవంబర్ 21 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలోని జంగ నాంపల్లి కుమారుడు జంగ శ్రీనివాస్ గత సంవత్సరం నవంబర్ లో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మృతి చెందడం జరిగింది. శ్రీనివాస్ జ్ఞాపకార్థంగా అతని మొదటి జయంతి సందర్భంగా శ్రీనివాస్ తల్లిదండ్రులు నాంపల్లి సౌందర్యలు గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు బుక్కులు పెన్నులు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాధా కిషన్ రావు ఉపాధ్యాయులు భూపతి,రాజిరెడ్డి, హుస్నొద్దీన్ ఎన్ఆర్ఐ జిల్లా అధ్యక్షుడు తోట ధర్మేందర్,మాజీ వార్డు సభ్యుడు జంగ రాజు సింగిల్ విండో సీఈఓ జంగ కృష్ణ ఏర్పుల శ్రావణ్ జంగ బాలకిషన్ ఈసరి ఆంజనేయులు విద్యార్థులు పాల్గొన్నారు

## వృద్ధుల సంక్షేమానికి విద్యార్థుల చేయూత




**శ్రీకాళహస్తి, నవంబర్ 21 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి నియోజకవర్గం తొండమనాడులోని రాష్ట్రీయ సేవా సమితి రాస్ నిర్వహిస్తున్న వృద్ధుల సంక్షేమ క్రేంద్రానికి పాఠశాల యాజమాన్యం విద్యార్థులతో కలిసి బియ్యం, పప్పు ధాన్యములు చక్కెర, గోధుమపిండి, సబ్బులు,నూనె, మొదలైన నిత్యవసర వస్తువులను వితరణగా అందించారు. పాఠశాల యాజమాన్యం ప్రతి సంవత్సరం నిర్వహించే "హ్యాండ్స్ టు హ్యాపీనెస్" కార్యక్రమంలో భాగంగా వృద్ధులకు విద్యార్థులు తమ వంతు చేయూతను అందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ డా.కిషోర్ వాసంతి కిషోర్, ప్రిన్సిపాల్ శ్రీ కిరణ్ కుమార్, మేనేజర్ శ్రీ దైవజ్ఞాచారి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గీతం విద్యార్థికి రైటింగ్ ఆర్కిటెక్చర్ లో ప్రత్యేక అవార్డు

**పటాన్ చెరు, నవంబర్ 20 (నిఘా న్యూస్):** నాసా 67వ ప్రాంతీయ కన్వెన్షన్-లో గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ రెండో ఏడాది విద్యార్థిని రేష్మిక 'రైటింగ్ ఆర్కిటెక్చర్' పోటీలో ప్రత్యేక ప్రస్తావన అవార్డును అందుకుని, ఓ ప్రతిష్టాత్మక వేదికలో తన ప్రతిభను చాటినట్టు ఇన్ చార్జి డైరెక్టర్ బందన్ కుమార్ మిశ్రా బుధవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. ఈ ఘనత గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ కు ఓ అద్భుత క్షణమన్నారు. ఈ ప్రశంసలు గీతంలోని ఉన్నత విద్యా ప్రమాణాలను ప్రతిబింబిస్తూ నిర్మాణ ఆలోచనలను విమర్శనాత్మకంగా విశ్లేషించి, సమర్థవంతంగా వెల్లడించడంలో రేష్మిక అసాధారణ సామర్థ్యాన్ని చాటి చెప్పిందని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్ లోని అరోరాస్ డిజైన్ అకాడమీలో ఇటీవల జరిగిన 67వ నాసా ప్రాంతీయ కన్వెన్షన్ లో దాదాపు 25 మంది మొదటి, రెండో ఏడాది గీతం ఆర్కిటెక్చర్ విద్యార్థులు పాల్గొన్నట్టు ఆయన తెలియజేశారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం, భారతదేశం అంతటా ఉన్న ఔత్సాహిక ఆర్కిటెక్ట్ లను ఒకచోట చేర్చి, వారిలోని సృజనాత్మకత, ఆవిష్కరణ, సహకారం కోసం ఒక క్రియాశీల వేదికను అందించిందన్నారు. ఇందులో భాగంగా, వివిధ రకాల వర్క్ షాపులు, పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయగా, విద్యార్థులంతా వాటిలో చురుకుగా



పాల్గొని, ఆర్కిటెక్చర్ రంగంలో వారి అంకితభావాన్ని, క్రమశిక్షణతో నేర్చుకుని ఎదగడానికి ఉపకరించాయని ఆయన తెలిపారు. నాసా కన్వెన్షన్ విద్యార్థులకు అమూల్యమైన అభ్యాస అనుభవంగా నిరూపించబడడంతో పాటు నిర్మాణ పద్ధతులను అన్వేషించడానికి, కొత్త దృక్కోణాలను పొందే అవకాశాన్ని వారికి కల్పించిందని బందన్ కుమార్ మిశ్రా అభిప్రాయపడ్డారు. వర్క్ షాపులు, పోటీలకు అతీతంగా, ఈ కార్యక్రమం వివిధ సంస్థల సహచరుల మధ్య అర్థవంతమైన పరస్పర చర్యలను



పెంపొందించిందని, తరువాతి తరం వాస్తు శిల్పులలో స్నేహభావాన్ని, సహకార అభ్యాసాన్ని పోత్సహించినట్టు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో గీతం విద్యార్థులను అధ్యాపకురాలు శ్రుతి గావాలి సమన్వయం చేసినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలి

### వాటర్ ట్యాక్స్ వసూలు చేయాలి

### జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**శ్రీకాకుళం, నవంబరు 21 (నిఘా న్యూస్):** పెండింగ్ లో ఉన్న రెవెన్యూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తహసీల్దార్లను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రెవెన్యూ అధికారులతో ఆయన గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తో కలసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని తహసీల్దార్లను ఆదేశించారు. రెవెన్యూ సమస్యలు,ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికకు వచ్చే అర్జీలలో పెండింగ్ లో ఉన్న అర్జీలు, లోకాయుక్త,కోర్టు కేసులు, వాటర్ ట్యాక్స్,నాలా,రీ సర్వే, ఆర్.ఓ.ఆర్,సివిల్ సప్లయ్స్, తదితర అంశాలపై ఆయన మండలాల వారీగా సమీక్షించారు. పెండింగులో ఉన్న రెవెన్యూ సమస్యలను తహసీల్దార్లను అడిగి తెలుసుకున్నారు. వాటర్ ట్యాక్స్ అంతా పరిశీలించి ట్యాక్స్ వసూలు చేయాలని ఆదేశించారు. ట్యాక్స్ వసూలు చేసేందుకు సిబ్బంది అవసరం ఉంటే తెలియజేయజేస్తే డిజిటల్ అసిస్టెంట్ ను ఇస్తామన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలు ఉంటే తెలియజేయాలన్నారు. క్షేత్రస్థాయిలో తహసీల్దార్లు వెళితే సమస్యలు పరిష్కరించాల్సిన సమస్యలు ఉంటే అక్కడికక్కడే పరిష్కరించవచ్చని తెలిపారు. ఉచిత ఇసుకపై సమస్యలు ఉంటే తక్షణమే ఆపాలన్నారు. ఎక్కడపడితే అక్కడ ఇసుక తీయడానికి అవకాశం




లేదని విఆర్ఓకు తెలియజేయాలని, వాటర్ సోర్సెస్ దగ్గర, వంతెనలు వద్ద, రాత్రి పూట తీయకూడ దన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం వెంకటేశ్వరరావు, శ్రీకాకుళం ఆర్డీఓ కె.సాయి ప్రత్యూష,ఉప కలెక్టర్లు పద్మావతి, లక్ష్మణమూర్తి, జడ్పీ సీఈవో ఎల్ఎన్ వి శ్రీధర్ రాజ, సర్వే అండ్ లాండ్ రికార్డులు శాఖ సహాయ సంచాలకులు విజయ్ కుమార్, కలెక్టరేట్ ఆయా విభాగాల పర్యవేక్షులు సరోజని, సూర్యనారాయణ, రాజేశ్వరరావు, శ్రీనివాసరావు చక్రవర్తి, తహసీల్దార్లు డిటిలు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ పునర్నిర్మాణానికి.. త్వరలో విరాళాల సేకరణ కమిటీ

### శ్రీ చిలుకేశ్వర ఆంజనేయస్వామి దేవాలయ కమిటీ అధ్యక్షులు దాసరి కృష్ణ



**చిలుకా నగర్, నవంబర్ 21 (నిఘా న్యూస్):** హరిహర క్షేత్రం శ్రీ చిలుకశ్వేర అంజనేయు స్వామి దేవాలయం పున్నరునిర్మాణంలో భాగంగా కమిటీ ఆధ్వర్యంలో పలు పనులు చేస్తూ ముందుకు వెళ్లుతున్నామని ఆలయకమిటీ అధ్యక్షులు దాసరి కృష్ణ తెలిపారు. ఆలయ నిర్మాణం కోసం ఇప్పటికే కమిటీ వేసుకుని కోంతమంది సభ్యులకు భాద్యతలు ఇచ్చామని మొన్న కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా విరాళాల సేకరణ కోసం ఒక కమిటీని ఏర్పాటు చేసుకుందామని దానికి దేవసాని బాలచందర్ ని కేవలం విరాళాలు సేకరించడం కోసం ఇంచార్జ్‌గా నియమించడం జరిగింది. కానీ పూర్తి ఫైనాన్స్ లెక్కలు చూడడం కోసం కాదని స్పష్టం చేశారు . జమఖర్చులు చూడడం కోసం కోశాధికారి, ఉపా కోశాధికారి ఉన్నారని వారికి తోడుగా లెక్కలు రాయడం చూడడం కోసం ఒక ఇంచార్జ్‌ని నియమించామని దాసరి కృష్ణ వెల్లడించారు. ఆలయకమిటీ బాలచందర్ ని కేవలం విరాళాలు సేకరించడం కోసం మాత్రమే నియమించామని వివరించారు. కానీ న్యూస్ పేపర్లులో వచ్చిన వార్తలు వేరేవిధంగా ఉన్నందున అభ్యంతరాలు వస్తున్నాయని అన్నారు. కాబట్టి తదుపరి కమిటీ సభ్యులు అందరం కూర్చుని మాట్లాడకోని విరాళాల సేకరణ కోసం ఒక కమిటీని ఏర్పాటు చేస్తామని, ప్రస్తుతం ఫైనాన్స్ కమిటీ కన్వీనర్ భాధ్యతను పక్కన పెట్టడం జరుగుతుంది. ఈ దైవ కార్యంలో వ్యక్తిగత రాజకీయాలకు తావులేదని స్పష్టం చేశారు.

# మెయిన్ రోడ్డు పనులు పూర్తయ్యేది ఎన్నడు





- అసంపూర్తి పనులతో అవస్థలు పడుతున్న ప్రజలు?
- మద్దూరు మండల కేంద్రంలో ఇసుక కొరతతో ఆగిన మెయిన్ రోడ్డు పనులు

**మద్దూర్, నవంబర్ 21 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలో సీసీ రోడ్డు పనులు పూర్తి కాకా వాహనదారులు, ప్రజలు వ్యాపారస్తులు అవస్తలు పడుతున్నారు. గత సెప్టెంబర్(2024)న ప్రారంభించిన పనులు నత్త నడకన కొనసాగుతూ మూడు నెలలు కావస్తున్న ఇంతవరకు పూర్తి కాలేదు. దీంతో ప్రతి గురువారం మండల కేంద్రంలో వారాంతపు సంత కావడంతో చుట్టుపక్కల గ్రామ ప్రజలు తమ నిత్యాసర సరుకుల కోసం భారీగా తరలి వస్తారు. సీసీ రోడ్డు కోసం తవ్విన రోడ్డు ఇరుక్కుగా మారి వాహనదారులకు రాక,పోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందుల ఎదుర్కోవాల్సి వస్తుంది. అసలే మెయిన్ రోడ్డని సీసీ రోడ్డుకు కావాల్సి అతి ముఖ్యమైన ఇసుకను ముందస్తు ప్రణాళిక ప్రకారం సమకూర్చకుండానే పనులు ప్రారంభించారు. ఈ సారి వర్షాలు ఎక్కువగా పడడంతో వాగులు,వంకలు నిండి ఇసుక కొరత ఏర్పడింది. దీంతో పనులు ఎక్కడివక్కడే ఆగాయి. గత ప్రభుత్వ హయాంలో చెయాల్సిన సిసి రోడ్డు పనులు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పూర్తి చేస్తారనుకుంటే ఇసుక,బిల్లుల పేరిట పెండింగ్ లో పెట్టారని,పూర్తి చేస్తేనే రోడ్డు పనులు చేపట్టాలని ముందే హెచ్చరించామని ఇటు దుకాణాలు కోల్పోయి,అటు ఉపాది పోయి రోడ్డున పడ్డామని పలు వ్యాపార యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇసుకను ఇతర ప్రాంతాల నుంచి తెప్పించి సిసి రోడ్డు పనులు వెంటనే పూర్తి చెయ్యాలని మండల ప్రజలు, వ్యాపారస్తులు కోరుతున్నారు.

# ఐక్యత లేకనే ఎదగ లేక పోతున్నాము

### మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా ముదిరాజ్ ల జెండా ఆవిష్కరణ




**సిద్దిపేట, నవంబర్ 21 (నిఘా న్యూస్):** గురువారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండల పరిధిలోని జప్తి నాచారం, దుద్దెడ గ్రామాల్లో ప్రపంచ మత్స్య కార్మిక దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జప్తి నాచారం గ్రామంలో యామ రాజయ్య, దుద్దెడ గ్రామంలో మిద్దె శివకుమార్ ముదిరాజ్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయా ముద్దిరాజ్ ల సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ రాష్టంలో ఉన్న ముదిరాజ్ లు రాజకీయంగా ఎంతో వెనుకబడి పోవడానికి మన ఐక్యత లోపమేనని అన్నారు. ఇకనుండి రాబోయే రోజుల్లో గ్రామ గ్రామాన మన మత్స్యకారులు రాజకీయంగా ఎదగాలంటే జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మొదలుకొని పార్లమెంట్ ఎన్నికల వరకు ఓట్లు మనవే సీట్లు మనవే కావాలన్నారు. రాజ్యాధికారం మనదైనప్పుడే మనపై చెలయిస్తున్న పెత్తందారులకు సవాలుగా నిలుస్తామని అన్నారు. ఇకనుండి అధికారం మనదే కావాలని అన్నారు. మత్స్యకారులకు అండగా ఉన్న ప్రతి ఒక్కరికి జాతీయ మత్స్య కారుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రంలో యామ లక్ష్మణ్, యామ ఐలయ్య, యామ కొండయ్య, యామ ఉపేందర్, మాష్టి పర్శరాములు, మాష్టి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి అందజేసిన ఎమ్మెల్యే



**కాప్రా, నవంబర్ 21 (నిఘా న్యూస్):** కాప్రా సర్కిల్ మల్లాపూర్ సూర్య నగర్ కాలనీ కి చెందిన వెల్పుకొండ లీలావతి కి మంజూరైన 36 వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. గురువారం ఎమ్యెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ బాసటగా నిలుస్తుందని అన్నారు. అవసరమైన వారు సద్వినియోగం చేసుకోవాలి అన్నారు.



**అంబర్ పేట బొడ్రాయి పునర్ ప్రతిష్ట కార్యక్రమంలో అంబర్ పేట శంకర్ ముదిరాజ్ కుటుంబ సభ్యులతో కలిసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంబర్ పేట శంకర్ ముదిరాజ్ కుటుంబ సభ్యులు పోత లింగన్నకు ఒడి బియ్యం బోనం సమర్పించారు. దేవస్థాన సేవా సమితి ప్రతినిధులు ఆయనను శాలువాతో సత్కరించారు.**

*-అంబర్ పేట్, నవంబర్ 21 (నిఘా న్యూస్):*

## పుల్లూర్ సమస్యల పరిష్కారానికి మంత్రుల భరోసా



**సిద్దిపేట, నవంబర్ 21 (నిఘా న్యూస్):** సిద్దిపేట జిల్లా మండల పరిధిలోని పుల్లూరు గ్రామ చెరువులో నీరు అడగంటిపోయి భూగర్భ జలాలు బోరు బావులకు నిరందకుండా పోయే రోజులు రాబోయే వేసవి కాలనికి దగ్గరలోనే ఉన్నాయని అందుకు చెరువును నింపుటకై పుల్లూరు రైతులు పార్టీలకతీతంగా గురువారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఎమ్ మను చౌదరిని కలిసి వినతిపత్రం అందజేస్తూ సమస్యను వివరించారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందు రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు జిల్లా ఇంచార్జ్ మంత్రి కొండా సురేఖను కలిసి,అడుగంటిన చెరువు విషయాన్ని ఇరువురికి వివరించినట్లు తెలిపారు. వారుకూడా సానుకూలంగా స్పందించి పుల్లూరు చెరువును నింపి రైతులకు, రైతుల పంటలకు ఎలాంటి సమస్య తలేత్తకుండా చూసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని భరోసానిచ్చినట్లు తెలిపారు.

## ధర్మారంలో మాల నేతల సమావేశం



**ధర్మపురి, నవంబర్ 21 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండల కేంద్రంలో మాల సంఘం భవనం వద్ద మాల సంఘం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మారం మండల మాల,మాల ఉపకులాల జేఏసీ హడక్ కమిటీ 24వ తేదీ ఆదివారం రోజున వేయడం జరుగుతుందన్నారు. కావున ధర్మారం మండల మాల,మాల ఉపకులాల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొనగలరని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మారం మండల మాల సంఘం ముఖ్య నాయకులు కాడే సూర్యనారాయణ,దేవి జనార్ధన్, రాజ మల్లయ్య రాజలింగు,అంజయ్య,రమణ, బొడ్డు రాములు, భారత్ స్వామి,గంధం నారాయణ, మహిపాల్,సూర వెంకటేశం, ఓరెం చిరంజీవి,ఐతె వెంకటస్వామి,దేవి నళినికాంత్, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

### అయ్యప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు

**తూప్రాన్, నవంబర్ 21 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు గురువారం శ్రీకారం చుట్టిన గజ్వేల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి. ముందుగా అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అయ్యప్ప ఆలయ ప్రాంగణంలో సిసి రోడ్ల నిర్మాణం భూమి పూజ, హై మస్ట్ లైట్లను ప్రారంభించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తూప్రాన్ మున్సిపల్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ మామిళ్ల జ్యోతి చొరవతో పలు వీధుల్లో నూతన సిసి రోడ్ల నిర్మాణాలు చేపట్టారని వివరిస్తూ అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల చిత్తశుద్ధితో ఉందని రైతు పండించిన ప్రతి పంట గింజను కొనుగోలు చేస్తామని ఏదైతే మానిఫెస్టోలో 500 బోనస్ ప్రకటించారో అది తప్పకుండా రైతులందరికీ వచ్చేలా కృషి చేస్తామని వారు



తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వం ఏర్పాటై ఒక సంవత్సరం కావస్తున్నదని సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజల దృష్టికి తీసుకు వెళ్లే విధంగా ప్రచార కార్యక్రమాన్ని గజ్వేల్ ప్రాంతంలో గురువారం ప్రారంభించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇన్ని సంక్షేమ పథకాలను చేపడుతున్నా, ప్రతిపక్షానికి మాత్రం ఇవి కనబడడం లేదని రైతు బంధు ఇవ్వడంలేదని, ఆరు గ్యారంటీల పథకం అమలు కావడం లేదని, అవాకులు చెవాకులు పేల్చడం తప్ప ప్రజలకు ఏమి కావాల్సిందో దానిపై దృష్టి పెట్టి సలహాలు ఇవ్వాల్సింది పోయి విమర్శలు చేయడం సరి కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడ ఎన్నడూ లేని విధంగా రైతు రుణమాఫీ చేయడం జరిగిందని గృహాలలో ఫ్రీ కరెంటు, 500 గ్యాస్ పంపిణీ, ఆరోగ్యశ్రీ కింద ఐదు లక్షల ఆరోగ్య భీమా పథకాన్ని ప్రవేశపెట్టి రాష్ట్ర ప్రజల మన్ననలను పొందుతుందని ఇది తెలియని బిఆర్ఎస్ నాయకులు మాట్లాడడం సరైనది కాదని వారు ఈ సందర్భంగా ఎండుగట్టారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ చైర్పర్సన్ మామిండ్ల జ్యోతి, వైస్ చైర్మన్ శ్రీనివాస్, మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్లు కొడిపాక నారాయణ గుప్తా, రవీందర్ రెడ్డి, శ్రీశైలం గౌడ్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేములవాడలో కొనోకార్పస్ చెట్లను తొలగించాలని

### ఎమ్మెల్యేకు సీపీఐ నాయకుల వినతి పత్రం



**వేములవాడ, నవంబర్ 21 (నిఘా న్యూస్):** సీపీఐ పార్టీ వేములవాడనియోజకవర్గ ఇంచార్జ్ కదారి రాములు మాట్లాడతూ కోనోకార్పస్ చెట్లును తొలగించాలని వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గురువారం వినతి పత్రం ఇవ్వడం జరిగిందిదని డబ్ల్యు హెచ్ వొ సైతం ప్రపంచ వ్యాప్తంగా నిషేదించినప్పటికి గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కె సి ఆర్ తెలంగాణ వ్యాప్తంగా హరిత హారంలో భాగంగా ఈ విష వృక్షాలను పెట్టారని వీటి వలన కేబుల్ వ్యవస్థ, నీటి ఊటలు, మనిషికి, జీవకోటి శ్వాసకోశ సంబంధిత వ్యాధులు ప్రబలు తున్నాయి వెంటనే వేములవాడలో తొలగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రంలో వేణు,కె.వి.అనసూర్య తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న కోడెలకు పశుగ్రాసం పంపిణీ



**ముస్తాబాద్, నవంబర్ 21 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామం నుండి వేములవాడ పుణ్యక్షేత్ర కోడెలకు ఐదు ట్రాక్టర్లు పశుగ్రాసం (వరి గడ్డి)ని పంపించడం జరిగింది.ప్రతి సంవత్సరం వర్షాలు కురుస్తూ పంటలు బాగా పండాలని తద్వారా వచ్చే పశుగ్రాసాన్ని మన గ్రామం నుండి వేములవాడ రాజన్న కోడెలకు పంపిస్తామని మాజీ సర్పంచ్ తన్నీరు గౌతమ్ రావు గ్రామంలోని మైసమ్మకు మొక్కి కొబ్బరికాయ కొట్టి పశుగ్రాసాన్ని ట్రాక్టర్ల ద్వారా వేముల వాడకు తరలించారు. గత కొన్ని సంవత్సరాలుగా అక్కరాజు పర్శరాములు ప్రతి యేడు వేములవాడ పుణ్యక్షేత్రానికి చెందిన కోడెలకు పశుగ్రాసాన్ని పంపిణీ చేయడం జరుగుతుంది.ఈ సంవత్సరం పర్శరాములతో పాటు రేపాక బాల నర్సయ్య,ఈర్ల పెద్ద మల్లయ్య, బోయ రాజేశం,చెక్కపల్లి రాజు ఐదు ట్రాక్టర్ పశుగ్రాసాన్ని వేములవాడకు తరలించారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి హనుమంతు, మధు, విశ్వనాధం, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## పలాసలో విమానాశ్రయం

### వేగవంతంగా నిర్మాణ పనులు



**శ్రీకాకుళం, నవంబరు 21 (నిఘా న్యూస్):** శ్రీకాకుళం జిల్లా పలాస నియోజవర్గంలో విమానాశ్రయానికి శరవేగంగా అడుగులు పడుతున్నాయి. సంతబొమ్మాళి మండలం మూలపేట పోర్ట్ కు అనుసంధానంగా పలాస సమీపంలో విమానాశ్రయం ఏర్పాటు చేస్తున్నట్లు ఇటీవల కేంద్ర పౌర విమాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రకటించిన విషయం తెలిసిందే.దానికీ అనుగుణంగా నేడు 1088.59 ఎకరాల జిరాయితీ స్థలంతో పాటు 295.12 ఎకరాల ప్రభుత్వ భూమి కలసి 1383.71 ఎకరాల స్థలాన్ని మొత్తం పరిశీలించేందుకు కేంద్ర పౌర విమాన శాఖ అధికారుల బృందం పలాస చేరుకుని మందస,వజ్రపుకొత్తూరు మండలాల్లో గల కోస్టల్ కారిడార్ లో పర్యటించారు. మందస మండలంలో బిడిమి, బేతలపురం,టి.గంగువాడ ప్రాంతాలతో పాటు వజ్రపుకొత్తూరు మండలంలో చీపురుపల్లి,మెట్టూరు కోస్టల్ కారిడార్ లో పర్యటించి పరిశీలించారు.కేంద్ర ఎయిర్ పోర్ట్ అథారిటీ టీమ్ తో పాటు రాష్ట్ర ప్రభుత్వ విమానాశ్రయం అధికారులు,నోడల్ అధికారి అయిన పలాస రెవెన్యూ డివిజనల్ అధికారి,సిబ్బంది పాల్గొన్నారు.


## మాలల పాదయాత్ర కరపత్రాన్ని ఆవిష్కరించిన నేతలు



**తూప్రాన్, నంబర్ 21 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ బస్టాండు ఆవరణలో గల బిఆర్. అంబేద్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహాల వద్ద మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ నేతృత్వంలో ఈనెల 25న పాద యాత్ర తూప్రాన్ పట్టణానికి చేరుకోవడం జరుగుతుందని దీన్ని దృష్ట్యా తూప్రాన్ మండలంలోని మాలలు, మాల ఉప కులాలు పెద్దఎత్తున పాల్గొని పాదయాత్ర ద్వారా విచ్చేస్తున్న వారిని స్వాగతంతో ఆహ్వానించుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పసుల నర్సింగరావు, మున్సిపల్ కౌన్సిలర్లు మామిడి వెంకటేష్, భైరం సత్యలింగం, మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సామల అశోక్ కుమార్, నాయకులు, ఎర్పుల లక్ష్మణ్, కొరబోయిన ప్రవీణ్ కుమార్, దొంతి రాజేశ్వర్, పర్స ప్రభాకర్, చిట్టిమిళ్ల సత్యం, పర్స పోచేందర్, చిట్టిమిళ్ల అనిల్ కుమార్, ఎర్పుల రామ్ ప్రసాద్, ఎర్పుల బాల్రాజ్, సాయి ప్రసాద్, శాస నాగేంద్ర ప్రసాద్, చిట్టిమిళ్ల బాలు, నవీన్ కుమార్, నర్సాపురం నాగరాజు, ప్రసాద్, బాబు పాల్గొన్నారు.

# దరఖాస్తు చేయకుండానే ట్రేడ్ లైసెన్స్ మంజూరు

### దమ్మాయిగూడ లో ఓ వ్యాపారి దరఖాస్తు చేసిన తేదీకి రెండు రోజులు ముందే మంజూరు చేసిన వైనం




**దమ్మాయిగూడ, నవంబర్ 21 (నిఘా న్యూస్):** దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని 6వ వార్డులో ఒక విచిత్ర సంఘటన వెలుగు చూసింది. వివరాల్లోకి వెళ్తే దమ్మాయిగూడ మున్సిపల్ పరిధి ప్రజాసాయి గార్డెన్ కి చెందిన ఒక వ్యక్తి తేదీ:1-11-2024 న ట్రేడ్ లైసెన్స్ కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్నాడు. అయితే ఆ లైసెన్ తేదీ: 30-10-2024 అంటే దరఖాస్తు చేసుకున్న తేదీకి రెండు రోజులు ముందే మంజూరైనట్లు రికార్డులలో నమోదైనట్లు చూపిస్తున్నది. ఈ సంఘటన దమ్మాయిగూడ మున్సిపల్ వ్యవస్థలో సాంకేతిక లోపమా లేదా సిబ్బంది తప్పిదమా..? అని అనుమానాలకు దారితీస్తుంది. ఈ సంఘటన చర్చనీయాంశంగా మారింది. ఈ నిర్వహకం మానవ తప్పిదమా, లేక సాఫ్ట్వేర్ లోని మిషనరీ లోపమా దీనిపై తక్షణమే స్పందించి మున్సిపల్ కమిషనర్ ఈ అంశంపై స్పందించి వివరణ జరపాల్సిందిగా కోరుతున్నారు. స్థానిక ప్రజలు ఇలాంటి పొరపాట్లు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విచిత్రానికి బాధ్యులు ఎవరనేది ప్రశ్నార్థకంగా మారింది. దమ్మాయిగూడ మున్సిపల్ లో సంబంధిత మానవతప్పిదాలను ట్రేడ్ లైసెన్స్ మంజూరి విధానంలో డబ్బులకు కక్కుర్తి పడి ఇలా ట్రేడ్ లైసెన్స్ లు జారీ చేస్తున్నారా, దీనిపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక ప్రజలు, నాయకులు,ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి.

# ముదిరాజ్ మహాసభ జెండా ఆవిష్కరణ

**వలిగొండ, నవంబర్ 21 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెల్వర్తి గ్రామంలో గురువారం ప్రపంచ మత్స్య సంపద దినోత్సవం, తెలంగాణ ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ గ్రామ శాఖ అధ్యక్షులు గుర్రాల రాములు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ లు ఐక్యంగా ఉండి తమ హక్కుల కోసం పోరాటం చేయాలని ఆయన తెలిపారు. అంతకుముందు గ్రామంలో ముదిరాజ్ లు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు నిమ్మల సురేష్, గణ బోయిన మల్లేశం, మంత్రి కాశయ్య, బత్తెపు శ్రీను, నిమ్మల అశోక్, మారబోయిన శంకరయ్య, దుడ్డు చంద్రం, పిట్టల లక్ష్మయ్య, బుంగమట్ల రాములు, మారబోయిన అంజయ్య, చెవ్వ చెన్నయ్య, దాసబోయిన పెద్దలు, బొల్లెబోయిన మధు, దుడ్డు గణేష్, దుడ్డు నవీన్, బుంగపట్ల వెంకట్, సూరబోయిన దయాకర్, బత్తెపు శేఖర్, మారబోయిన పరశురాములు,



నిమ్మల శేఖర్, దుడ్డు ఆంజనేయులు, చెవ్వ రాజు తదితరులు పాల్గొన్నారు.

# లగచర్ల వెళ్తున్న సిపిఎం నేతల అరెస్టు

**మద్దూర్, నవంబర్ 21 (నిఘా న్యూస్):** కొడంగల్ నియోజకవర్గం లగచర్ల గ్రామం లో జరిగినటువంటి సంఘటనను అక్కడి ప్రజలకు అడిగి తెలుసుకుని ప్రభుత్వానికి వివరిస్తామని లాగచర్ల సందర్శనకు సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఇచ్చిన పిలుపు మేరకు నారాయణపేట జిల్లా మద్దూర్ మండల సిపిఎం పార్టీ నాయకులను లగచర్ల వెళ్తున్నారని సమాచారం మేరకు వారిని ముందస్తుగా అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంలో సిపిఎం పార్టీ నాయకులు మాట్లాడుతూ లగచర్లలో ఫార్మాసిటీ కోసం భూసేకరణ చేపట్టడం పట్ల ఆ ప్రాంతం ప్రజలను భయాందోళన గురి చేయడం సరికాదని వారు పేర్కొన్నారు. రైతుల సమస్యలను తెలుసుకోవడానికి వారి అభిప్రాయాన్ని తెలుసుకోవడం కోసం సందర్శించే కార్యక్రమం పెట్టుకుంటే ఈ కార్యక్రమాన్ని అడ్డగిస్తూ ముందస్తుగా నాయకులను అరెస్ట్ చేసి ఆపాలని చూస్తున్నటువంటి ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎండగట్టవలసిన అవసరం ఎంతైనా ఉందని వారు అన్నారు. సిపిఎం పార్టీ నిరంతరం ప్రజల కోసం ప్రజల సమస్యల కోసం పనిచేస్తున్న పార్టీ కావున అక్కడి ప్రజలకు అండగా ఉండి ఆ సమస్యకు పరిష్కారం చూపిస్తుందని, ఆ ప్రాంత ప్రజలు కోరుకునే విధంగా పోరాటాలు చేస్తుందని వారు తెలిపారు. నిరంతరం రైతుల సమస్యల కోసం పోరాడుతున్న మమ్మల్ని




అడుగిస్తే ప్రజాపోరాటం ఉద్రిక్తంగా చేస్తామని, కావున ఈ అక్రమ అరెస్టులను రాష్ట్ర ప్రభుత్వం మానుకోవాలని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అశోక్ సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మహమ్మద్ అలీ సిపిఎం పార్టీ మద్దూరు మండల నాయకులు హనుమంతు డివైఎఫ్ఐ యువజన సంఘం నాయకులు భరత్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళంలో ఘనంగా ప్రపంచ మత్స్యకార దినోత్సవం

**శ్రీకాకుళం, నవంబరు 21 (నిఘా న్యూస్):** శ్రీకాకుళం జిల్లాలో ప్రపంచ మత్స్యకార దినోత్సవం 2024ను ఘనంగా ప్రభుత్వం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో విజయనగరం ఎం.పి.కలిశెట్టి అప్పలనాయుడుతో కలిసి రాష్ట్ర అగ్నికుల క్షత్రియ డైరెక్టర్ ఈశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ అప్పలనాయుడు మత్స్యకారుల సంక్షేమం గురించి ప్రాముఖ్యతను వివరించారు.మత్స్యకార సమాజానికి కీలకమైన కృషి చేయాల్సిన అవసరం ఉన్నట్లు పేర్కొన్నారు.మత్స్యకారుల పిల్లలు క్రీడా రంగంలో విశేష ప్రతిభ చూపగల సత్తా కలిగి ఉన్నారని, తమ ప్రతిభను వెలికితీయడానికి క్రీడా రంగంలో మరింత ప్రోత్సాహం అవసరమని సూచించారు. క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడటమే కాకుండా ప్రపంచ స్థాయిలో మత్స్యకార సమాజానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలో సహాయపడతాయని తెలిపారు. మత్స్యకారులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు వివిధ పథకాలు ప్రవేశపెడుతున్నట్లు వివరించారు. మత్స్యకారుల కృషి సమాజానికి ఎంతో ప్రాముఖ్యమని, వారి అభివృద్ధికి కావలసిన అన్ని రకాల మద్దతు ప్రభుత్వం నుంచి అందుతుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కొంత మందికి ఎంపీ అప్పలనాయుడు గారితో కలిసి ఈశ్వరరావు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ




కార్యక్రమంలో మత్స్యకార శాఖ ముఖ్య అధికారులు, కుట్టం లక్ష్మణ్ కుమార్ (డైరెక్టర్ అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్), మైలుపల్లి నరసింహారావు మాజీ డి.ఎఫ్.సి.ఎస్.అధ్యక్షులు, మైలపల్లి త్రినాధ రావు (ఏ.ఎఫ్.సి.ఓ.ఎఫ్ డైరెక్టర్), డీజీఎం ఆనందరావు మాజీ ఎం.పి.పి., రణస్థలం దుమ్ము అశోక్ మాజీ మండల ఉపాధ్యక్షులు, కోరాడ వెంకటరమణ సంచాం మాజీ సర్పంచ్ , కే.వై.కే. సైంటిస్ట్ సి.హెచ్. బాలకృష్ణ, డి.డి. ఫిషరీస్ శ్రీకాకుళం శ్రీనివాస్ ఏ.డీ. పలాస,ఎఫ్.డి.ఓ.లు పాల్గొన్నారు.

# రోడ్డుపైని గుంతలను పూడ్చిన శ్రీలత నాయక్

**మేడిపల్లి, నవంబర్ 21 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి నుండి పర్వతపూర్ పోయే రహదారిపై పంచవటి కాలనీ, గ్రీన్ ల్యాండ్ కాలనీ మధ్యలో చాలా పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో వాహనదారులు, పాదాచారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. సదరు కాలనీ వాసులు పిఎంసి కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శ్రీలత బద్రూ నాయక్ దృష్టికి తీసుకువెళ్లారు. ఆమె వెంటనే స్పందించి తన సొంత ఖర్చులతో మరమ్మత్తులు చేయించి స్వయంగా తాను గుంతలను పూడ్చి సమాజం కోసం నేను సైతం అంటూ చాటి చెప్పారు. పదవి ఉన్నా లేకున్నా, అధికారం ఉన్నా లేకున్నా, సమాజం కోసం నేను ఎప్పుడూ ముందుంటానని పే బ్యాక్ టు సొసైటీ పేరుతో ఒక సామాజిక కార్యకర్తగా ప్రజల కోసం ప్రజలలో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాకతీయ నగర్ కాలనీ అధ్యక్షురాలు భాగ్య శంకర్ రెడ్డి నిర్మల ఉమా, రాజు బిక్షపతి



తదితరులు పాల్గొన్నారు.




జిహెచ్ఎంసి అంబర్ పేట సర్కిల్-16 డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ మారుతి దివాకర్ గురువారం అబిడ్స్ లోని తన కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎలక్ట్రోల్ రూల్స్ పై డీసీ చర్చించి పలు సూచనలు చేశారు.

*-అంబర్ పేట్, నవంబర్ 21 (నిఘా న్యూస్):*

## నేడు ఉప్పల్ హబ్సిగూడ ప్రాంతాలలో..

### విద్యుత్ సరఫరాకు అంతరాయం



**ఉప్పల్, నవంబర్ 21 (నిఘా న్యూస్):** శాఖపరమైన మరమ్మత్తులు చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా ఈనెల 22వ తేదీ శుక్రవారం 11 కెవి ఆర్టిఏ ఫీడర్ పరిధిలో ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఉప్పల్ బాగాయత్ విద్యుత్ శాఖ ఏ.ఈ. బి కిరణ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆ సమయంలో ఉప్పల్ మాస్టర్ చెఫ్ హొటల్ లైన్, సర్వే ఆఫ్ ఇండియా క్వార్టర్స్, కె.వి స్కూల్-1, వెంకటేశ్వర కాలనీ, రాజు కాలనీ, రాజ్యలక్ష్మి థియేటర్ లైన్, సుమిత్ర హాస్పిటల్ లైన్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.విద్యుత్ వినియోగదారులు వ్యాపారస్తులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. హబ్సిగూడ పరిధిలో శాఖపరమైన మరమ్మతులు చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా అప్పిగూడ శిక్షణ పరిధిలో ఈనెల 22వ తేదీ శుక్రవారం లెవెన్ కె.వి ఐఎస్ఐ ఫీడర్ పరిధిలో ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు హబ్సిగూడ విద్యుత్ శాఖ ఏ.ఈ. వి గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆ సమయంలో జెఎస్ఎన్ కాలనీ, జి జి కాలనీ, వి.వి. నగర్, విజ్ఞాన్ పురి కాలనీ, శోభన నగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని వెల్లడించారు. విద్యుత్ వినియోగదారులు వ్యాపారస్తులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## ఆదర్శలో జాతీయ ఫార్మసీ వారోత్సవాలు



**గోకవరం, నవంబర్ 21 (నిఘా న్యూస్):** 63వ జాతీయ ఫార్మసీ వారోత్సవాలు సందర్భంగా ఆదర్శ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ విద్యార్థిని విద్యార్థులచే ప్రిన్సిపల్ డాక్టర్ త్రినాధరావు ఆధ్వర్యంలో గోకవరం మండలంలో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ నుండి ప్రారంభమై పంచాయతీ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించబడినదని వైస్ ప్రిన్సిపల్ సుజిని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ త్రినాధరావు మాట్లాడుతూ ఫార్మసిస్ట్ ఆవశ్యకత తెలియజేయడం కోసం ఈ ర్యాలీని నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ ర్యాలీలో ఆదర్శ విద్యార్థులు విద్యార్థులు సుమారు 300 మంది అధ్యాపక బృందం పాల్గొన్నారని కోఆర్డినేటర్ శ్రీనివాస్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం కామేష్, ప్రేమ్, సంకీర్తన, భార్గవి, దీప్తి, డాక్టర్ గణేష్, డాక్టర్ ప్రవీణ్, వలస రెడ్డి దీపిక అలేఖ్య శిరీష తదితరులు పాల్గొన్నారు.

## పంజాబ్ దాబాలో హెరాయిన్ డ్రగ్స్ స్వాధీనం

### ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ప్రత్యేక బృందం సిఐ వీణారెడ్డి



**మాసాయిపేట్, నవంబర్ 21 (నిఘా న్యూస్):** ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ప్రత్యేక బృందం సిఐ వీణారెడ్డి ఎస్సై అనిల్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ ఆజం, కానిస్టేబుళ్లు గోపాల్, ఉమా అధికారులు మాసాయిపేటలో గల పంజాబ్ దాబాపై దాడులు నిర్వహించారు. మాసాయిపేటలో గల షేర్ ఏ పంజాబ్ ధాబాలో 128 గ్రాముల డ్రగ్స్ మత్తుమందు పొడిని గురువారం సాయంత్రం స్వాధీనం చేసుకున్నారు. ఈ మత్తుమందు డ్రగ్ హెరాయిన్ తయారీకి వినియోగిస్తారని తెలిపారు. ధాబాలో మేనేజర్ గా పనిచేస్తున్న రవీందర్ సింగ్ ఈమత్తు మందును లారీ డ్రైవర్లకు, క్లీనర్లకు ఇతరులకు విక్రయిస్తున్నాడని అందిన విశ్వాసనీయ సమాచారం మేరకు దాడి నిర్వహించామని సిఐ వీణారెడ్డి తెలిపారు. ఈ మత్తుమందును టీలలో లేదా పాలలో లేదా నేరుగా కొద్దిపాటిగా తీసుకుంటే మత్తు వస్తుందన్నారు. ఈ మందును విక్రయించడం విని యోగించడం చట్ట విరుద్ధమని చెప్పారు. తదుపరి చట్టపరమైన చర్యల కోసం మత్తుమందు పొడిని అదుపులోకి తీసుకొని స్వాధీన పరుచుకున్నామన్నారు. రవీందర్ సింగ్ ఎక్సైజ్ శాఖ రామాయంపేట సిఐటి కి అప్పగించడం జరుగుతుందని వీణారెడ్డి తెలిపారు.



పలమనేరు టిడిపి మండల కన్వీనర్ కుట్టి ఇంట్లో పెళ్లి వేడుకలకు ఆకుల గజేంద్రప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన జంటలు ఆశీర్వదించారు. ఈ మధ్యనే ఆయన జనసేన పార్టీలో చేరారు.

*-పలమనేరు, నవంబర్ 21 (నిఘా న్యూస్):*

## తిరుపతి జిల్లా హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడిగా రామచంద్రారెడ్డి



**తిరువూరు, నవంబర్ 21 (నిఘా న్యూస్):** తిరుమూరు గ్రామానికి చెందిన గండవరం రామచంద్రా రెడ్డి ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షునిగా నియమితుల య్యారు. చిన్నతనం నుంచి ప్రజాసేవకు అంకితమై మానవ హక్కుల కోసం, అవినీతికి చోటు లేకుండా పోరాడి ఒక గుర్తింపుతో వ్యాపార రంగంలో కూడా అంచలంచలుగా ఎదిగారు. రామచంద్రారెడ్డి మంచితనం జిల్లాలోని పార్టీలకతీతంగా ప్రతి పెద్దవారి దగ్గర కూడా సత్సంబంధాలు కలిగి ఉన్నాయి. తిరుపతి జిల్లా హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ లో అధ్యక్షునిగా నియమితులైన రామచంద్రారెడ్డిని రాష్ట్ర హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు సూర్యనారాయణ రావు అభినందనలు తెలిపారు.

## గ్రంథాలయ వారోత్సవాల్లో బహుమతుల ప్రధానం



**మర్రిపాడు, నవంబర్ 21 (నిఘా న్యూస్):** మర్రిపాడు మండలం కేంద్రంలోని గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా పలు పాఠశాలలోని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి వారికి మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ఆరికట్ల జనార్దన్ నాయుడు చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఎస్సార్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలోని ఆరవ తరగతి అభ్యసిస్తున్న ఎస్కె మదీహ మొదటి, కె.శాన్విక ద్వితీయ, 8వ తరగతి అభ్యసిస్తున్న ఎస్డి ఉమన్ గని ద్వితీయ, పి.నిరీక్ష తృతీయ బహుమతి కైవసం చేసుకున్నారు.

## అమెరికాలో ఉప్పల్ యువకుడి ఆత్మహత్య

### నేడు నగరానికి రానున్న మృతదేహం



**ఉప్పల్, నవంబర్ 21 (నిఘా న్యూస్):** అమెరికాలో హైదరాబాద్ యువకుడు చనిపోయిన సంఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. జోర్జియా స్టేట్ అట్లాంటా నగరంలో ఎం ఎస్ చదివేందుకు వెళ్లిన ఉప్పల్ కు చెందిన విద్యార్థి ఆర్యన్ రెడ్డి (23) సూసైడ్ చేసుకున్నాడు. బంధువుల వివరాల ప్రకారం ఈ నెల 13వ తేదీన ఆర్యన్ పుట్టిన రోజు. అదే రోజు తుపాకీతో కాల్చుకున్నాడని తెలిపారు. రాత్రికి మృతదేహం నగరానికి వస్తున్నట్లు పేర్కొన్నారు.

## ఇకపై మధ్యాహ్నం భోజనాన్ని.. తొలుత ఉపాధ్యాయులే రుచి చూడాలి

### జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్




**నారాయణపేట, నవంబర్ 21 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మధ్యాహ్న భోజనం కలుషితమై విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటనపై గురువారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. మాగనూరు జెడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్ ఆ పాఠశాల వంట గదిని, స్టోర్ రూంను, వంటకు వినియోగించే బియ్యాన్ని, స్టోర్ రూం లోని నిత్యావసరాల సరకులను పరిశీలించారు. బుధవారం జరిగిన సంఘటన గురించి పాఠశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. ఇకపై ప్రతిరోజు మధ్యాహ్న భోజనాన్ని పాఠశాల హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు పరిశీలించి, రుచి చూసిన తర్వాతే విద్యార్థులకు వడ్డించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బుధవారం జరిగిన సంఘటనలో 17 మంది విద్యార్థులకు వాంతులతో అస్వస్థత కలిగిందని, హుటాహుటిన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ సలహాతో మక్తల్ కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించి, మెరుగైన వైద్యం కోసం మహబూబ్ నగర్ జనరల్ ఆసుపత్రికి పంపినట్లు తెలిపారు.

# తుమ్మలగుంట చెరువు కబ్జాపై అసెంబ్లీలో ప్రస్తావన

- తుమ్ముల గుంట చెరువు సుందరీకరణ పేరుతో సుమారు 60 కోట్ల రూపాయలు ఖర్చు చేశారన్న ఎమ్మెల్యే పులివర్తి నాని

**తిరుపతి, నవంబర్ 21 (నిఘా న్యూస్):** తిరుపతి రూరల్ మండలానికి నీరు రావాలంటే సుమారు 4 గ్రామాల చెరువుల నుండి నీరు రావాలి. దళవాయిపల్లి చెరువు, పేరూరు చెరువు తుమ్మలగుంట చెరువు, అవిలాల చెరువు ద్వారా తిరుచానూరు మీదుగా నీరు వచ్చేదని అసెంబ్లీలో ప్రస్తావించారు. తుమ్మలగుంట చెరువు సుందరీకరణ పేరుతో మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తుడా నిధులను తన సొంత నిధులుగా తుమ్మలగుంట చెరువుకు మళ్లించడం జరిగింది. తుమ్మలగుంట చెరువు సుందరీకరణ పేరుతో సుమారు 60 కోట్లు వెచ్చించారని అసెంబ్లీలో తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలకు మేము ఎప్పుడు అడ్డు రాము అని అసెంబ్లీలో తెలిపిన ఎమ్మెల్యే పులివర్తి నాని. తుమ్మలగుంట చెరువు ఆయకట్ట సుమారు 118 ఎకరాలు. ట్యాంక్, చెరువు సుమారు 143 ఎకరాలు అన్ని అసెంబ్లీలో తెలిపారు. గత పాలకులు తుమ్మలగుంట చెరువును మూసివేయడంతో రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఎన్జీటీ సుప్రీంకోర్టు గైడ్లెన్స్ ప్రకారం చెరువులు అభివృద్ధి చేసుకోవచ్చు కానీ ఎక్కడ మూయకూడదని తెలిపారు. తుమ్మలగుంట చెరువు సుంద్రీకరణ పేరుతో, క్రికెట్ గ్రౌండ్, టెన్నిస్ కోర్ట్, హాకీ కోర్టు,ఫుట్ బాల్ కోర్ట్, వాలీబాల్ కోర్ట్, బ్యాట్మెంటన్ కోర్టు,ఇండోర్ స్టేడియం,యోగ సెంటర్, తుడా గెస్ట్ హౌస్ నిర్మించడం జరిగిందని అసెంబ్లీలో ప్రస్తావించారు. ముఖ్యంగా తుమ్మలగుంట చెరువులో సుమారు 2 కోట్లతో జాతీయ జెండా స్తూపాన్ని స్థాపించారు. తుడా పరిధిలో 39 మండలాలకు తుడ నిధులు



కేటాయించవచ్చు. కానీ చంద్రగిరి నియోజకవర్గ పరిధిలో ఆరు మండలాలకు తుడా నిధులు నామమాత్రపు ఖర్చు పెట్టారు. ఎక్కువ నిధులు తుమ్మలకుంట చెరువు సుంద్రీకరణ పేరుతో డబ్బులు ఖర్చు పెట్టారు. గత ప్రభుత్వంలో చంద్రగిరి నియోజకవర్గంలో అభివృద్ధి ఎక్కడ జరిగిందంటే తుమ్మలగుంట మాత్రమే అని అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే పులివర్తి నాని. తుమ్మలగుంట చెరువుకు వెళ్లాల్సిన నీరు కాలువలను కాంక్రీట్ వేసి మూసివేసిన గత పాలకులు. అనంతరం మంత్రి నారాయణ మాట్లాడుతూ ఎన్జీటీ సుప్రీంకోర్టు గైడ్ లైన్స్ ప్రకారం కొన్ని చేయకూడని పనులు చేసారని స్పీకర్ కు తెలిపారు. బాధ్యులైన వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానికి మంత్రి నారాయణ హామీ ఇచ్చారు.

# మల్లవరం గ్రామంలో సిపిఐ సభ్యత నమోదు

### సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్

**మధిర, నవంబర్ 21 (నిఘా న్యూస్):** ప్రజలు ఎదుర్కొన్న సమస్యలు, బానిసత్వం నుండి బయట పడటానికి పోరాటం చేసిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) అని ఆ పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అన్నారు.మండల పరిధి మల్లవరం గ్రామంలో సిపిఐ సభ్యత నమోదు కార్యక్రమాన్ని ఆయన గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా తెలంగాణ సాయుధరైతాంగ పోరాట యోధులు మందడపు వెంకయ్య,మంగమ్మ దంపతులకు ఆయన చేతుల మీదుగా సభ్యత్వాన్ని అందించారు. అనంతరం ప్రసాద్ మాట్లాడుతూ,1945వ సంవత్సరంలో ఆంధ్ర మహాసభ సంఘంలో సభ్యుడిగా చేరి ఆనాటి నుండి నేటి వరకు కమ్యూనిస్టు పార్టీ సభ్యుడుగా దాదాపు 78 సంవత్సరాల పాటు సభ్యత్వం స్వీకరించిన వెంకయ్య లాంటి సీనియర్ కామ్రేడ్ కు తన చేతుల మీదుగా



సభ్యత్వాన్ని అందించడం సంతోషించదగ్గ విషయం అన్నారు.వెంకయ్య లాంటి కమిట్మెంట్ ఉన్న కామ్రేడ్స్ జీవితాన్ని ప్రస్తుత యువత అనుచరించాల్సిన అవసరం ఉందన్నారు.1948 సంవత్సరంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం జరుగుతున్న సమయంలో మల్లవరం, జాలముడి గ్రామాలు పోరాట వీరుల కేంద్రాలుగా మారిన విషయాన్ని ప్రసాద్ గుర్తు చేశారు.బానిసత్వం నుండి విముక్తి చేయటానికి,వెట్టి చాకిరిని తొలగించడానికి ఈ దేశంలో పోరాటం నడిపించిన ఏకైక పార్టీ సిపిఐ అన్నారు.యువత సిపిఐ చరిత్ర తెలుసుకొని ఆ పార్టీలో సభ్యులుగా చేరడానికి ముందుకు రావాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి,మందడపు రాణి,తోట రామాంజనేయులు, జిల్లా సమితి సభ్యులు ఏనుగు గాంధీ,మడుపల్లి లక్ష్మణ్ మల్లవరం గ్రామ శాఖ నాయకులు మందడపు నాగకృష్ణ,మచ్చ పద్మ, మందడపు పుల్లయ్య, మందడపు కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశంసా పత్రం అందజేత



**రామడుగు, నవంబర్ 21 (నిఘా న్యూస్):** ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని మత్స్య అభివృద్ధి అధికారి కార్యాలయంలో ప్రపంచ మత్స్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 71వ అఖిల భారత సహకార వారోత్సవాల్లో భాగంగా సహకార సంఘాల అభివృద్ధిలో అత్యుత్తమ ప్రతిభఆ కనబరిచిన రామడుగు మండల కేంద్రానికి చెందిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు జిట్టవేణి రాజును జిల్లా సహకార సంఘాల అధ్యక్షులు రామానుజచార్యులు, జిల్లా మత్స్యశాఖ అధికారి విజయభారతి, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు పిట్టల రవీందర్ ల చేతుల మీదుగా శాలువాతో సన్మానించి ప్రశంసా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మత్స్య అభివృద్ధి అధికారి మంజుల, సహకార సంఘాల శిక్షణ కేంద్రం లెక్చరర్ వెంకటేశ్వర్లు, సొసైటీ జిల్లా ఉపాధ్యక్షులు పెసరు కుమారస్వామి, ముదిరాజ్ మహాసభ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గుర్రాల మల్లేష్, మాజీ జిల్లా అధ్యక్షులు గంగాధర కనుకయ్య, జిల్లా డైరెక్టర్లు, ఫీల్డ్ ఆఫీసర్ అశోక్, మత్స్య పారిశ్రామిక సహకారం సంఘాల అధ్యక్షులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ చదరంగ పోటీలకు...

### జీనియస్ చెస్ అకాడమీ శ్లోక యుక్తి ఎంపిక



**కరీంనగర్, నవంబర్ 21 (నిఘా న్యూస్):** 68వ ఎస్ జి ఎఫ్ యు-19 చదరంగం పోటీలో కరీంనగర్ జీనియస్ చెస్ అకాడమీ కి చెందిన శ్లోక యుక్తీ ఎంపికైనట్లు జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కంకటి కనకయ్య తెలిపారు. ఈ సందర్భంగా శ్లోక యుక్తీ తల్లిదండ్రులను గురువారంజీనియస్చెస్అకాడమీబాధ్యులుఘనంగా సన్మానించారు. 20 నవంబర్ 2024 కొల్ కత్తలో జరిగే జాతీయస్థాయి చదరంగం పోటీలో తెలంగాణ టీంలో ఆమె ఆడనున్నారు. ఈ కార్యక్రమంలో జీనియస్ చెస్ అకాడమీ డైరెక్టర్ కంకటి అనూప్ కుమార్ డాక్టర్ వంశీకృష్ణ, శ్రవంతీ, కోచ్ లు విగోలుపు అనూష్, సుజన్ కుమార్, తరుణ్ అభిరామ్ రేవిక్ అరుణ్, నితిన్ శ్రీనిజ తదితరులు పాల్గొన్నారు.



నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండల కేంద్రము లో అంజనేయస్వామి గుడి నిర్మాణానికి మాజీ ఎంపీపీ మోహన్ రెడ్డి కి 25 వేల రూపాయలను విరాళంగా ఇచ్చిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి.

*-నారాయణపేట, నవంబర్ 21 (నిఘా న్యూస్):*

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు



**వరంగల్, నవంబర్ 21 (నిఘా న్యూస్):** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని గురువారం బి.సి డెడికేటెడ్కమీషన్చైర్మన్ బి.వెంకటే శ్వర్ రావు, రిటైర్డ్ ఐ.ఏ.ఎస్ సైదులు, ఐ.ఎఫ్.ఎస్, సెక్రెటరీ, బి.సి కమీషన్ రమేష్,డిప్యూటీ డైరెక్టర్ జిల్లా అధికారులు సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన ప్రముఖులకు ఆలయ అధికారులు అద్దంకి విజయ్ కుమార్, అర్చకులు మంగళవాద్యాలతో ఘనస్వాగతం పలికారు. వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం ఆలయ స్నపన మండపంలో అర్చకులు, వేదపండితులు ప్రముఖులకు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రాలు బహూకరించి ప్రసాదములు అందజేశారు.

# సుస్థిర భారత్ కోసం.. బిజెపి సభ్యత్వం పొందాలి



**మధిరన, వంబర్ 21 (నిఘా న్యూస్):** సుస్థిర భారత్ కోసం బీజేపీ సభ్యత్వం పొందాలని బిజెపి రాష్ట్ర కార్యదర్శి పోనుగంటి పాపారావు,ఖమ్మం బిజెపి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ తెలిపారు. గురువారం మధిర బిజెపి కార్యాలయంలో ముఖ్య నాయకులు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలతో మూడోసారి బీజేపీ అధికారంలోకి వచ్చిందని అని తెలిపారు. మోదీ నాయకత్వాన్ని ప్రపంచ దేశాలు స్వాగతిస్తున్నాయని వారు అన్నారు. ఇచ్చినా హామీలను నెరవేర్చకుండా తెలంగాణలో ప్రజా వ్యతిరేక విధానాలతో పాలన సాగుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. మండలంలో బిజెపి సభ్యత్వాన్ని వేగవంతం చేయాలని బీజేపీ నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మధిర బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరావు,రాష్ట్ర నాయుకులు కళ్లెం విజయరెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈ.వి రమేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్,జిల్లా కార్యదర్శి చిలివేరు సాంబశివరావు, జిల్లా ఉపాధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు,పట్టణం అధ్యక్షులు పాపట్ల రమేష్, ఎర్రుపాలెం మండల అధ్యక్షులు నూతక్కి నరసింహరవు,చింతకాని మండలం అధ్యక్షులు కొండ గోపి, తదితరులు పాల్గొన్నారు.

# విశ్వసనీయత పెరిగేలా ప్రజాసేవకు అంకితం కావలి

### మల్టీ జోన్ -1 ఐజీపీ ఎస్. చంద్రశేఖర్ రెడ్డి

**ఖమ్మం, నవంబర్ 21 (నిఘా న్యూస్):** సమాజం పట్ల విశ్వసనీయత పెంపొందించేలా ప్రజాసేవకు అంకితం కావాలని మల్టీ జోన్ -1 ఐజీపీ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. తొమ్మిది నెలల బేసిక్ ఇండక్షన్ శిక్షణను పూర్తి చేసుకున్న 263 ఏఆర్,సివిల్ ట్రైనీ పోలీసు కానిస్టేబుళ్ల పాసింగ్ అవుట్ పరేడ్ (దీక్షాంత్ పరేడ్) గురువారం సిటీ పోలీస్ శిక్షణ కేంద్రంలో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి పోలీస్ కమిషనర్ సునీల్ దత్, భద్రాద్రి కొత్తగూడెం ఏస్పీ రోహిత్ రాజ్ హజరైయ్యారు. ముఖ్య అతిథిగా హజరైన మల్టీ జోన్ -1 ఐజీపీ ముందుగా ట్రైనీ కానిస్టేబుళ్ల నుంచి గౌరవవందనం స్వీకరించారు. అనంతరం విధి నిర్వహణలో వివక్ష చూపమనీ, తమ సేవలతో దేశ ప్రతిష్ట పెంచుతామని శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్లు ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ఐజీపీ మాట్లాడుతూ,సమాజానికి అత్యున్నతమైన సేవలు అందించే అవకాశం వున్న పోలీస్ శాఖలో చేరి శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్లు ఈరోజు నుండి పోలీస్ శాఖలో పూర్తి భాధ్యతలు నిర్వహించేందుకు నియమించబడ్డారని అన్నారు. అప్పగించిన భాధ్యతలు సక్రమంగా సద్వినియోగం చేసుకొవాలని సూచించారు. ప్రధానంగా ప్రజల రక్షణ మన భాధ్యత అని, వారి హక్కులను, ఆత్మగౌరవం భంగం కలగకుండా



ప్రజలతో మంచి నడవడికను అలవాటు చేసుకోవాలన్నారు. ముఖ్యంగా పోలీస్ ఉద్యోగంలో క్రమశిక్షణ అనేది చాల ముఖ్యమనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. నిత్యం పని వత్తిడి, ప్రతికూల పరిస్థితులలో భాధ్యతలు నిర్వహించాల్సి వుంటుంది కాబట్టి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఫిట్నెస్ చాల ముఖ్యమైనదని అన్నారు. అదేవిధంగా అవినీతి ఆరోపణలు లేకుండా, ప్రలోభాలకు గురికాకుండా నీతి నిజాయితీతో విధులు నిర్వహిస్తే ప్రజలు అధారిస్తారని అన్నారు.



పట్టుదలతో శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్లు అంకిత భావంతో సేవలు అందిస్తూ వృత్తిపరమైన జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు.శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని కోరారు.నేరాల నియంత్రణ,కొత్త టెక్నాలజీ వినియోగంలో తెలంగాణ రాష్ట్ర పోలీసులకు మంచి గుర్తింపు వుందని, ఈ తొమ్మిది నెలల శిక్షణ కాలంలో నేర్చుకున్న కొత్త చట్టాలను సమర్థవంతంగా అమలు చేయాలని అన్నారు.తొమ్మిది నెలల శిక్షణలో పోలీసు పరిపాలన, డాక్యుమెంటేషన్, వ్యక్తిత్వ వికాసం. లా అండ్ ఆర్డర్, ఇంటెలిజెన్స్ అంతర్గత భద్రత,క్రిమినల్ చట్టం ఐ బీఎన్ఎస్ అండ్ బిఎస్ఏ,క్రిమినల్ లా ఐఐ, బి ఎన్ ఎస్ ఎస్ అండ్ ఎస్ ఎల్ ఎల్ ,నేరం విచారణ, ఫోరెన్సిక్ సైన్స్, ఫోరెన్సిక్ మెడిసిన్.అదేవిధంగా అవుట్డోర్స్ ఫిజికల్ ట్రైనింగ్, స్క్వాడ్ డ్రిల్, ఆర్మ్స్ డ్రిల్, లాఠీ డ్రిల్, టియర్ గ్యాస్ మాబ్ ఆపరేషన్లు,వెపన్ ట్రైనింగ్, ఫీల్డ్ క్రాఫ్ట్ & ట్రాఫిక్ డ్రిల్, ఫస్ట్ ఎయిడ్, డ్రిల్, ఇండోర్, అవుట్ డోర్ అన్ని అంశాలను క్రమపద్ధతిలో నేర్చుకొని శిక్షణను విజయవంతంగా పూర్తి చేశారని అన్నారు.ఈ ఏడాది ఫిబ్రవరి 21న ప్రారంభమైన 8 వ బ్యాచ్లో రాచకొండ చెందిన ఏఆర్ కానిస్టేబుళు -92, రామగుండం,వికారాబాద్ చెందిన సివిల్ కానిస్టేబుళ్లు- 171 శిక్షణ పూర్తి చేసుకుని విధుల్లో చేరడానికి సిద్ధమయ్యారు. శిక్షణలో ప్రతిభ కనబర్చిన అభ్యర్థులకు జ్ఞాపికలు అందజేశారు. జ్ఞాపికలు అందుకున్న ట్రైనీ కానిస్టేబుళ్లు రాచకొండకు చెందిన ఏఆర్ కానిస్టేబుళ్లు పి.రఘు, కె.కిశోర్, రామగుండం కు చెందిన సివిల్ కానిస్టేబుళ్లు జి.ప్రశాంత్, యం.నవీన్ కుమార్, డి.ప్రదీప్, బెస్ట్ అల్ రౌండర క. హరిష్ వున్నారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు, ఏఆర్ అడిషనల్ డీసీపీలు కుమారస్వామి, విజయబాబు, ఏసీపీలు రమణమూర్తి,తిరుపతి రెడ్డి,రఘు,రహెమాన్,రవి, శ్రీనివాసులు, సాంబరాజు, నర్సయ్య, సుశీల్ సింగ్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్, డాక్టర్ జీతేందర్ పాల్గొన్నారు.

## జోరుగా టిడిపి సభ్యత్వ నమోదు



**బెల్లంకొండ, నవంబర్ 21 (నిఘా న్యూస్):** మండలంలోని చంద్రాజుపాలెంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు నమోదు ప్రక్రియ ముమ్మరంగా సాగింది. తెలుగుదేశం పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షులు గుంజ గంగారావు ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రజలందరూ ఉత్సాహవంతంగా పాల్గొని నమోదు ప్రక్రియ ఊపందుకోవడం శుభ సూచకమని నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఐదు లక్షల భీమా కల్పించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం అందించే ప్రతి ఒక్క సేవను సద్వినియోగం చేసుకునే దిశగా ప్రజలు అడుగుల వేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షులు గుంజ గంగారావు ,గ్రామ పార్టీ అధ్యక్షుడు ఓర్చు రాంబాబు, బూతు కన్వీనర్ మహేంద్ర, ఓర్చు లక్ష్మయ్య కొండ తమ్మిశెట్టి వెంకటగిరి తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధిని అడ్డుకుంటున్నారని పోలీసులకు ఫిర్యాదు

### బిక్కవోలు పంచాయతీ కార్యదర్శి రోజా

### కేసు నమోదు చేసిన ఎస్సై రవిచంద్ర




**బిక్కవోలు, నవంబర్ 21 (నిఘా న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బిక్కవోలు గ్రామంలో గల గ్రామపంచాయితీ వెటర్నరీ హాస్పిటల్ నుండి ప్రభుత్వ గవర్న్ మెంట్ హాస్పిటల్ వరకు సి.సి రోడ్ వేయు నిమిత్తం ఎమ్.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ నిధులతో స్థానిక శాసన సభ్యులు అనపర్తి వారు శాంక్షన్ చేసినారు. సదరు స్థలం పంచాయితీ స్థలం అయినందున ప్రత్తిపాటి రాధాక్రిష్ణ తదితరులు సిమెంట్ రోడ్ వేయుటకు అభ్యంతరం తెలియజేయుచున్నారు. మా పనులకు ఆటంకం కలుగజేయటమే కాకుండా పారిశుధ్య సిబ్బందిని దూషిస్తూ దుర్భాషలాడుచున్నారు. రోడ్డు వేయుటకు మెటీరియల్ వచ్చియున్నందున ఆ స్థలంలో మెటీరియల్ వేయకూడదని అడ్డుకున్నారు. సదరు సిమెంటు రోడ్డు వేయుటకు ఆటంకం ఉన్నందున. అతని మీద తగు చర్యలు తీసుకొనవలసినదిగా బిక్కవోలు పోలీస్ స్టేషన్ నందు గ్రామపంచాయతీ కార్యదర్శి పి రోజా ఫిర్యాదు గావించారని అంతే కాకుండా రోడ్డు పూర్తయ్యే వరకు తమ పంచాయితీ సిబ్బందికి రక్షణ కల్పించవలసిందిగా వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు ఫైల్ చేయడం జరిగిందని ఎస్సై రవిచంద్ర తెలిపారు.

## కోదండ రామాలయాన్ని సందర్శించిన టీటీడీ బోర్డు సభ్యులు



**చంద్రగిరి, నవంబర్ 21 (నిఘా న్యూస్):** చంద్రగిరి పట్టణంలో ఉన్న అతి పురాతనమైన శ్రీ కోదండ రామాలయంను గురువారం టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాష్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా స్థానికులతో, అర్చకులతో ఆలయ అభివృద్ధి గురించి చర్చించారు. శ్రీకోదండ రాముల వారి కళ్యాణ వేదికను నిర్మించడానికి కృషి చేస్తానన్నారు. అలాగే గాలి గోపురం, కోనేరు, వాహన మండపం, భక్తుల కోసం ఉచిత బస్ సౌకర్యం కల్పించడానికి ప్రయత్నిస్తామన్నారు. వకుళమాత, ముక్కోటి,, శ్రీకోదండ రామాలయం కలుపుతూ టెంపుల్ కారిడార్ ఏర్పాటు గురించి సాద్యా సాధ్యాలను పరిశీలిస్తామన్నారు.శ్రీవారిమెట్టు నడక మార్గంలో భక్తుల విశ్రాంతి కోసం శ్రీవారి సదన్ ఏర్పాటు చేస్తామన్నారు. టీటీడీ బోర్డు మీటింగ్ లో పైసమస్యలను ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేస్తానని భాను ప్రకాష్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి యుగంధర్ రెడ్డి, శ్రీ మూలస్థాన ఎల్లమ్మ దేవస్థానం చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, కొత్త పాటి మనోహర్ రెడ్డి బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# తిరుమల పవిత్రత కూటమితోనే సాధ్యం

### జనసేన నాయకులు హరిప్రసాద్

**తిరుపతి, నవంబర్ 21 (నిఘా న్యూస్):** తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనాన్ని స్థానికులకు టిటిడి పాలకమండలి పునరుద్ధరించడటం హర్షనీయమని జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ అన్నారు. గురువారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో అలిపిరి పాదాల మండపం వద్ద నూట పదహారు కొబ్బరి కాయలు కొట్టి శ్రీవారికి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో గెలిస్తే స్థానికులకు నెలలో మొదటి మంగళవారం దర్శనాన్ని పునరుద్ధరిస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాస్ చేసిన కృషి అభినందనీయమని ఆయన అన్నారు. స్థానికులకు దర్శన భాగ్యం కల్పించిన సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడులకు ప్రత్యేక ధన్యవాదాలు ఆయన పార్టీ తరుపున తెలిపారు.కాగా టిటిడిలో పని చేస్తున్న పారిశుద్ధ కార్మికులు, ఫారెస్ట్ కార్మికులతోపాటు



మిగిలిన విభాగాల్లోని వారికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో మంచిరోజులు రానున్నాయని ఆయన చెప్పారు. ఐదేళ్ళ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో తిరుమలను వ్యాపార కేంద్రంగా మార్చారని జనసేన నగర అధ్యక్షులు రాజా రెడ్డి విమర్శించారు. ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ ఇచ్చి మాట ప్రకారం స్థానికులకు శ్రీవారి దర్శన భాగ్యం టిటిడి కల్పించిందని ఆయన తెలిపారు. స్థానికులకు దర్శనం పునరుద్ధరించిన సిఎం చంద్రబాబు నాయుడు,టిటిడి పాలకమండలి ఛైర్మన్ బిఆర్ నాయుడులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తిరుమల పవిత్రను కాపాడే విధంగా టిటిడి, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటాయని ఆయన చెప్పారు. స్థానికులకు దర్శనం కల్పించే విషయంలో టిటిడి బోర్డు తొలి సమావేశంలో తీసుకోవడంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తీసుకున్న చొరవే కారణమని ఆయన తెలిపారు. టిటిడి నిర్ణయాల పట్ల ప్రజల్లో మంచి స్పందన లభిస్తోందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వెంకటేశ్వర రావు, ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, బాబ్జీ, అన్నా యువరాజ్ రెడ్డి, రాజేష్ ఆచ్చారి, మునస్వామి, సుధా, వినోద్ రాయల్, పూసా మాధవరావు, ఆకేపాటి సుభాషిణి, దుర్గా, లతా తదితరులు. పాల్గొన్నారు.

# తిరుమల తరహాలో.. తిరుచానూరు అమ్మవారి బ్రహ్మోత్సవాలు

### పంచమితీర్థానికి విస్తృతంగా ఏర్పాట్లు

### టీటీడీ ఈవో జె.శ్యామలరావు

**తిరుపతి, నవంబర్ 21 (నిఘా న్యూస్):** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలను నవంబరు 28 నుంచి డిసెంబర్ 6వ తేదీ వరకు వైభవంగా నిర్వహించేందుకు విస్తృతంగా ఏర్పాట్లు చేపట్టాలని టీటీడీ ఈవో జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనంలో గురువారం ఆయన బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై అన్ని విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ తిరుచానూరు బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన పంచమి తీర్థం రోజు భక్తులకు చక్కటి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. హోల్డింగ్ పాయింట్లలో ఉండే వేచి ఉండే భక్తులకు సౌకర్యవంతంగా మంచినీరు, అల్పాహారంతో పాటు మరుగుదొడ్లను కూడా అందుబాటులో ఉంచేందుకు ముందస్తుగానే ప్రణాళిక చేసుకోవాలన్నారు. హోల్డింగ్ పాయింట్ల వద్ద అవసరమైన సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. ఆరోగ్యశాఖ అధికారులు పారిశుద్ధ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకుని స్థానిక పంచాయతీ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. వైద్య విభాగం అధికారులు ప్రథమ చికిత్స కేంద్రాలను, అంబులెన్సులను ఏర్పాటు చేసి అవసరమైన సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. సెక్యూరిటీ విభాగం అధికారులు సీసీ కెమెరాలను, అవసరమైనంత సిబ్బందిని ఏర్పాటు చేసుకుని స్థానిక



పోలీసులతో సమన్వయం చేసుకోవాలని ఆదేశాంచారు. భక్తులందరికీ అన్నప్రసాదం విరివిగా అందేలా చర్యలు చేపట్టాలని అన్నారు. హిందూ ధర్మ ప్రచార పరిషత్ ద్వారా నిర్వహించే స్టేజ్ కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నాణ్యమైనవిగా ఉండాలని సూచించారు. ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో వైట్ వాష్, కలర్ పెయింటింగ్, ఫ్లెక్సీ బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. ముఖ్యమైన ప్రాంతాల్లో ఆర్చిలు ఏర్పాటు చేసి హారితి పాయింట్స్ కోసం లైన్ లు, బారికేడ్లు, చైన్ లింక్ లను ఏర్పాటు చేయాలన్నారు. ఉద్యానవన విభాగం ఆధ్వర్యంలో తిరుచానూరులో ఫల, పుష్ప ప్రదర్శనను భక్తులు ఆకట్టుకునేలా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్వో శ్రీధర్, ఎఫ్ఏసీఏఓ బాలాజీ, సిఈ సత్యనారాయణ, డిప్యూటీ ఈవో ఈవో గోవింద రాజన్, ఇతర తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు



**నరసరావుపేట, నవంబర్ 21 (నిఘా న్యూస్):** పల్నాడు జిల్లా నరసరావుపేట రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ రామలింగారెడ్డి మాక్స్ విజన్ వారి సహకారంతో ఉచిత కంటి పరీక్షలు నాలుగో రోజు గురువారం ప్రకాష్ నగర్ శ్రీ తిలక్ మున్సిపల్ హై స్కూల్ లో నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపులకు ముఖ్య అతిథులుగా రొటీరియన్ కపిలవాయి రమేష్ చంద్ర దత్తు, కొత్తూరి శ్రీనివాసరావు, మురారి శెట్టి వెంకటేశ్వరరావు, అసిస్టెంట్ గవర్నర్ మేళ్లచెరువు సుమిత్ర కుమార్, రోటరీ క్లబ్ అధ్యక్షులు కపిలవాయి రాజేంద్ర ప్రసాద్, సెక్రెటరీ సాతులూరి శివకుమార్, రోటరీ క్లబ్ పబ్లిక్ ఇమేజ్ డైరెక్టర్ ఎస్.కె.జిలాని మాలిక్, రోటరీ డైరెక్టర్ పోటు అచ్యుత్, మున్సిపల్ బాలికొన్నత పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం. బి నిర్మల భాయి, తిలక్ స్కూల్ హెచ్ఎం కె ఎస్ నరసింహారావు, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ వక్తలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి కళ్ళు ముఖ్యమైనవి అని, మెడికల్ క్యాంపులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, విద్యార్థులు ఎప్పటికప్పుడు ఆరోగ్యపరీక్షలను నిర్వహించడం ద్వారా ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకోవచ్చన్నారు. ఈ నాలుగు రోజుల్లో షుమారు పదహారు వందల మంది పైన ఆయా పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ సిబ్బందికి ఉచిత కంటి పరీక్షలు చేయడం జరిగిందని, ఈ కంటి వైద్య శిబిరం షుమారు ఐదు వేల మంది మంది పైగా విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు చేయటానికి ఏర్పాట్లు చేశామని రోటరీ సభ్యులు తెలిపారు,అలాగే విద్యార్థులతో పాటు, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు కూడా కంటి పరీక్షలు చూపించుకునే విధంగా క్యాంప్ లు ఏర్పాట్లు చేశామని రోటరీ సభ్యులు పేర్కొన్నారు.

## ర్యాగింగ్ పై విద్యార్థులకు అవగాహన

**మేడ్చల్, నవంబర్ 21 (నిఘా న్యూస్):** మేడ్చల్ మండలం రాజ బొల్లారం గ్రామపంచాయతీ పరిధిలోని మెడిసిటీ ఆసుపత్రిలో మేడ్చల్ పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు ర్యాగింగ్, డ్రగ్స్, మహిళలపై జరుగుతున్న అరాచకాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఏసీపి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ర్యాగింగ్ అనే భూతానికి దూరంగా ఉండాలని,చెడు అలవాట్లకు పోకుండా చదువుపై దృష్టి పెట్టి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని తెలిపారు. తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న నమ్మకాలను నిలబెట్టాలన్నారు. సమాజంలో డ్రగ్స్, మహిళలపై అరాచకాలు పెరగకుండా విద్యార్థులుగా ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. ఎవరైనా కళాశాలలో ర్యాగింగ్ పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐ సత్యనారాయణ, ప్రొఫెసర్లు, ఆస్పత్రి సిబ్బంది,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులపై ఎక్సైజ్ అధికారుల దాడులు



**అనపర్తి, నవంబర్ 21 (నిఘా న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం రంగంపేట ప్రొహిబిషవన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల రంగంపేట మండలం సింగంపల్లి, అనపర్తి మండలం పులగుర్త గ్రామములలో గురువారం ఎక్సైజ్ అధికారులు దాడులు దాడులు నిర్వహించామని ఎక్సైజ్ సీఐ సుధారాణి మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన విశ్వసనీయ సమాచారం మేరకు రంగంపేట మండలం ప్రొహిబిషవన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల రంగంపేట మండలం సింగంపల్లి, అనపర్తి మండలం పులగుర్త గ్రామములలో అనాధికారికంగా నిర్వహిస్తున్న మధ్యం షాప్ (బెల్ట్ షాప్) ల పై దాడులు చేసి ఇద్దరు ముద్దాయిలను అరెస్ట్ చేసి 124 మధ్యం సీసాలను స్వాదిన పరుచుకోవడం జరిగిందిదని వారిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరచడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ దాడులలో రంగంపేట ప్రొహిబిషవన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వారి సిబ్బంది మంగళగిరి ఎస్ టి ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# పల్లె పండగ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

## పెదపూడి గ్రామంలో కలెక్టర్ పర్యటన

**పెదపూడి, 21 నవంబర్ (నిఘా న్యూస్):** జిల్లాలో అన్ని ప్రాంతాల్లో చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలను వినియోగంలోకి తీసుకురావడంతో పాటు చెత్త నుంచి తయారైన వర్మి కంపోస్టు వినియోగంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించేలా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా గురువారం పెదపూడి మండలంలో పర్యటించారు. రామేశ్వరం గ్రామంలోని ఎస్డబ్ల్యూపీసీ, ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు, పెదపూడిలోని తహసీల్దార్ కార్యాలయం, సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సంబంధిత అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. తొలుత రామేశ్వరం గ్రామంలోని గోగులమ్మ తల్లి గుడి దగ్గర ఉన్న ఎస్డబ్ల్యూపీసీ షేడ్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించి, అధికారుల వివరాలు తెలుసుకున్నారు. ఎస్డబ్ల్యూపీసీ షేడ్ వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి జిల్లా కలెక్టర్ ఇతర అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామంలో ఇంటింటి నుంచి చెత్తను సేకరించే విధానం,తడి పొడి చెత్తల సగ్రిగేషన్ లోని వివిధ దశలు, వర్మి కంపోస్టు తయారీ, వినియోగం తదితర వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వర్మీకంపోస్ట్ వినియోగించి పండిస్తున్న కూరగాయలు, పండ్ల తోటల జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా పరిశీలించారు. అనంతరం పల్లె పండుగ పంచాయతీ కార్యక్రమంలో భాగంగా రామేశ్వరం కొత్త కాలనీలో రూ.13.6 లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. అనంతరం పెదపూడిలోని తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, కార్యాలయ భవనాన్ని పరిశీలించారు. అదేవిధంగా సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి, వైద్య సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలోని మరుగుదొడ్లు, వార్డులు, ఆపరేషన్ థియేటర్, ల్యాబ్, అవుట్ పేషెంట్ వివరాలు, నిర్మాణ పనులు పూర్తి చేసుకున్న అదనపు భవనాలను, ఫార్మసిస్ విభాగం, ఆసుపత్రిలో పనిచేస్తున్న సిబ్బంది వివరాలను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. నూతనంగా నిర్మించిన కొత్త భవనానికి ఎలక్ట్రిఫికేషన్ పనులు పూర్తి చేయడంతో పాటు పెండింగ్ లో ఉన్న బిల్లు మంజూరయ్యేలా చూడాలని ఆసుపత్రి సిబ్బంది ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు వివరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి సామాజిక ఆరోగ్య కేంద్రంగా అప్ గ్రేడ్ అయిన పెదపూడి సీహెచ్సీ ద్వారా మరింత మందికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ వైద్య సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ ఎస్డబ్ల్యూపీసీ షేడ్ లో చెత్త నుంచి సహజ పద్ధతుల్లో తయారు చేస్తున్న అనేక పోషక విలువలతో కూడిన వర్మి కంపోస్టు వినియోగంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో అన్ని ప్రాంతాల్లో ఎస్డబ్ల్యూపీసీ షేడ్స్ అన్ని వినియోగంలో ఉండే విధంగా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన పల్లె పండుగ పంచాయతీ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన నిర్మాణ పనులు వేగవంతం చేసి సకాలంలో పూర్తి



చేయాలన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం నిదురతో చేపట్టిన ఈ నిర్మాణ పనులకు ఇబ్బందులు లేకుండా అవసరమైన ఇసుక ఇతర మెటీరియల్ అందుబాటులో ఉండే విధంగా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పెదపూడి మండలం తహసీల్దార్ పీవీ.సీతాపతి రావు, ఎంపీడీవో కె.నరేంద్ర రెడ్డి, సీహెచ్సీ సూపరింటెండెంట్ డాక్టర్ పి.అనూష, ఈవోపీఆర్డీ ఎం.సత్యనారాయణ రెడ్డి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తిట్టడమే ఎజెండాగా రేవంత్ పర్యటన

- ఆలయ అభివృద్ధి కోసం రూ.150 కోట్లు వెచ్చించాము
- తొమ్మిదినర ఏండ్లలో నియోజకవర్గ అభివృద్ధికి రూ.4500 కోట్లు ఖర్చు చేసాం
- వేములవాడ అవసరాలపై మాట్లాడని ముఖ్యమంత్రి
- బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ లక్ష్మి నరసింహారావు



**వేములవాడ, నవంబర్ 21 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రాంత ప్రజలు ఆశించిన స్థాయిలో ముఖ్యమంత్రి పర్యటన కొనసాగలేదని బారాస వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చెలిమెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. వేములవాడలోని ఆయన నివాసంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను తిట్టడం కొడంగల్ విషయాన్ని మాట్లాడడం తప్ప వేములవాడ ప్రాంత అవసరాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడలేదన్నారు. గత తొమ్మిదిన్నర ఏండ్ల కాలంలో రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ప్రాంతం అభివృద్ధి కాలేదని చెప్పడం హాస్యాస్పద మన్నారు. ముఖ్యమంత్రి ప్రారంభించిన శంకుస్థాపన చేసిన వాటిలో బీఆర్ఎస్ హయాంలోనివే అన్నారు. ఈ ప్రాంతంలో రాష్ట్రానికి గుండెకాయ లాంటి మిడ్ మానేరు ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించి పూర్తి చేయలేదన్నారు. 2014లో బారాస ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రాజెక్టును పూర్తి చేసిందన్నారు. ప్యాకేజీ 9పడవపడి ఉందని ముఖ్య మంత్రి స్థాయిలో మాట్లాడడం తగదన్నారు. అసమ ర్థత వలన ఏడాది కాలంలో ఎలాంటి పనులు చేయ లేదన్నారు. బిఆర్ఎస్ నాయకులను ప్రతిపక్ష నాయ కులను తిట్టడానికి సమయం వెచ్చించారని అన్నారు. వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కోసం రూ.32 కోట్లు నిధులతో స్థలాన్ని సేకరించి నట్లు చెప్పారు. రూ.70కోట్లతో కట్ట నిర్మించి గుడి చెరువులో ఎల్లప్పుడు నీరు ఉండాలని మధ్యమానేర్ నుంచి పైప్లైన్ ద్వారా నింపడంతో పాటు ఆలయ ధర్మంగుండంలో నీళ్లను నింపడంతో పాటు ఆలయ గదుల నీటి సౌకర్యం కోసం ఐదు కోట్లు వెచ్చించి నీటిని నింపేందుకు పనులు చేపట్టడం జరిగిందని అలాగే బద్ది పోచమ్మ ఆలయ అభివృద్ధి కోసం భక్తుల సౌకర్యం కోసం 39 గుంటల భూమిని సేకరించడం ఆలయ అభివృద్ధిలో భాగం కాద అని ప్రశ్నించారు ఆలయ అభివృద్ధి కోసం రూ.150కోట్లు వెచ్చించినట్లు తొమ్మిదినర యేండ్ల బిఆర్ఎస్ కాలంలో నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ.4500 కోట్లు ఇచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆన్ లైన్‌లో నఖిలీ పోలీసులు

### ఫోన్ కాల్స్ తో జాగ్రత్తగా ఉండాలి
### నెరేడ్ మెట్ సీఐ సందీప్ కుమార్



**మల్కాజిగిరి, నవంబర్ 21 (నిఘా న్యూస్):** సైబర్ నేరస్తులు మీ ఫోన్ కు కాల్ చేసి మీరు మోసాలకు పాల్పడ్డారని డ్రగ్స్ వినియోగిస్తున్నట్లు సమాచారం ఉందని, లేదా మీ కూతురు లేదా కుమారుడు డ్రగ్స్ విక్రయిస్తూ పోలీసులకు చిక్కారని మీకు ఏ క్షణమైనా సైబర్ నేరస్తుల నుంచి ఫోన్ కాల్ రావచ్చు. వారు పోలీసు వేషాలు వేసి పోలీస్ స్టేషన్ నుండి మాట్లాడుతున్నట్లుగా మీకు వీడియో కాల్ చేసి భయానికి గురి చేసే అవకాశం ఉంది. అలాంటి వారిని నమ్మకండి. నిజమైన పోలీసులు అలా చేయరు. వారు ముంబై, ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ పోలీసులమని మిమ్మల్ని నమ్మిస్తారు. మీరు నమ్మకండని నెరేడ్ మెట్ సిఐ ప్రకటనలో పేర్కొన్నారు. మిమ్మల్ని డిజిటల్ అరెస్టు చేస్తున్నామని అంటే నమ్మకండి. మీ ఆధార్ కార్డు చూపించమని వివరాలు అడుగుతారు ఇవ్వకండి. మీ బ్యాంక్ అకౌంట్ లేదా ఓటీపీ చెప్పమని అడుగుతారు. చెప్పకండి. మీరు పొరపాటున వారి మాయలో పడి డబ్బు పోగొట్టుకుంటే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయండి. తదుపరి చర్యలు మేము తీసుకుంటామని సిఐ సందీప్ కుమార్ పేర్కొన్నారు. ఎటువంటి సమయంలోనైనా సైబర్ నేరగాళ్లు మీకు కాల్ చేసి భయానికి గురి చేసే అవకాశం లేకపోలేదు. ధైర్యంగా ఉండండి. ధైర్యంగా సమాధానం చెప్పండి. వారి ఉచ్చులో పడకండని విజ్ఞప్తి చేశారు. సైబర్ క్రైమ్ సంబంధించి ఎటువంటి అనుమానాలు ఉన్నా వెంటనే 1930 కి కాల్ చేయాలని చెప్పారు.

## ఏసీబీ కి పట్టుబడ్డ అవినీతి అధికారులు



**మలక్‌పేట్, నవంబర్ 21 (నిఘా న్యూస్):** అవినీతి అధికారులపై ఏసీబీ అధికారులు కొరడా ఝులిపిస్తున్నారు. తాజాగా మలక్ పేట్ – ఎఎ సర్కిల్లో పనిచేసే అసిస్టెంట్ కమిషనర్ (స్టేట్ టాక్స్) మహబూబ్ బాషా, అసిస్టెంట్ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ కె. సోమశేఖర్ లంచం తీసుకుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఒక వ్యక్తి నుంచి లక్ష రూపాయల లంచం డిమాండ్ చేసి రూ.50 వేలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. అవినీతి అధికారు లపై ఎప్పుడు ఏసీబీ అధికారుల దృష్టి ఉంటుందని అన్నారు.

## నగరంలో పచ్చదనం విధ్వంసం

### ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ డిమాండ్



**హైదరాబాద్, నవంబర్ 21(నిఘా న్యూస్):** హైదరాబాద్ మహా నగరంలో హరిత విధ్వం సం తీవ్ర స్థాయిలో జరుగుతోందని, కొమ్మల పేరుతో చెట్లను అడ్డంగా నరికివేస్తున్న విద్యుత్ అధికారులు, కాంట్రా క్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్సీ హెచ్ రంగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరంలో మొక్కలు నాటడం, కొట్టివేయడం కొంతమందికి ఉపాధి మార్గం తప్ప పర్యావరణానికి ఎలాంటి మేలు జరగడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్ని రోజులుగా నగరంలో పలు చోట్ల ప్రకృతి విధ్వంసం జరుగుతుందన్నారు. చెట్లను రక్షించలేనపుడు ఎందుకు కొత్తవి నాటుతున్నారని ఆయన ప్రశ్నించారు. పచ్చదనంపై ఇంత విధ్వంసం జరుగుతున్నా అర్బన్ ఫారెస్ట్ అధికారులు గాని, రెవెన్యూ అధికారులుపట్టించుకోకపోవడం అత్యంత బాధాకరమ న్నారు. సరైన ప్రమాణాలు, నిబంధనలు పాటించకుండా చెట్టు కొట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు 'వాల్టా చట్టం' ప్రకారం పోలీసులు చర్యలు తీసుకునే అవకాశమున్నా ఏ పోలీస్ అధికారీ చొరవ తీసుకోవడం లేదన్నారు. నగరంలో ఇప్పుడు కొనసాగుతున్న పచ్చ విధ్వంసంపై ఉన్నతాధికారులు దృష్టి సారించాలని ఆయన కోరుతున్నారు. గత కొంత కాలంగా చెట్ల పట్ల జరుగుతున్న ఉదాసీనత చూస్తుంటే ప్రభుత్వానికి పర్యావరణం పట్ల సరైన బాధ్యత లేదా, అన్న అనుమానం కలుగుతుందన్నారు. నిజంగా ప్రభుత్వానికి పర్యావరణం పట్ల బాధ్యత ఉంటే ఇప్పుడు చెట్ల నరికివేత జరిగిన ప్రాంతాల్లో ఉన్నతా ధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని రంగయ్య కోరారు.

## ఉప్పల్‌లో ఇద్దరు నఖిలీ ఆర్టీవోలు.. భారీగా అక్రమ వసూళ్లు

- నకిలీ ఆర్టీవోను, కారు పట్టుకుని పోలీసులకు అప్పగించిన కాంక్రీట్ మిల్లర్స్ యజమానులు
- ఉప్పల్ పోలీస్ స్టేషన్ ముందు ఆందోళనకు దిగిన బాధితులు






**ఉప్పల్, నవంబర్ 21(నిఘా న్యూస్):** ఉప్పల్‌లో ఇద్దరు నకిలీ ఆర్టీవోలుగా చలామణి అవుతూ ఆర్టీవో అధికారుల మంటూ గత సంవత్సర కాలంగా కాంక్రీట్ మిల్లర్ వాహనాలను ఆపి అక్రమంగా వసూలు చేస్తున్నారని మిల్లర్లు ఉప్పల్ పోలీస్ స్టేషన్లో వారం రోజుల క్రితం ఫిర్యాదు చేశారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం ప్రతిరోజు ఉదయం తెల్లవారు జామున 4గంటలకు ఉప్పల్, చిలుకా నగర్, నారపల్లి ఘట్కేసర్, మేడిపల్లి, జోడిమెట్ల, నాగోల్ పరిసర శివారు ప్రాంతాల్లో కాంక్రీట్ మిల్లర్ వాహనాలను పట్టుకొని కారు డ్రైవర్ వాహనదారుని దగ్గరికి వెళ్లి ఆర్టీవో కార్‌లో ఉన్నారంటూ వేల రూపాయలు ప్రేమ్ కుమార్ రెడ్డి అనే వ్యక్తి వసూలు చేశారన్నారు. నకిలీ ఆర్టీఓగా చలామణి అవుతూ సంవత్సర కాలంగా తమ వద్ద అక్రమంగా ప్రతిరోజు డబ్బులు వసూలు చేస్తూ తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ ఉప్పల్ పోలీస్ స్టేషన్ ముందు బాధితులు ఆందోళనకు దిగారు. దాదాపు 400మంది బాధితులు ఉన్నారని కాంక్రీట్ మిల్లర్ ఓనర్స్ తెలిపారు. గురువారం బాధితులు నకిలీ ఆర్టీవోను పట్టుకొని ఉప్పల్ పోలీస్ లకు అప్పగించారు.ఒకర్ని అదుపులోకి తీసుకొని, అతని వద్ద నుంచి బ్రీజా కార్ టిఎస్ 08 6682 కారు స్వాధీనం చేసుకుని మరొక వ్యక్తి కోసం పోలీసులు గాలిస్తున్నారు. అయితే ఈ అక్రమ వసూళ్లు ఎంత మంది పాల్పడి పాల్పడ్డారనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## రాజీవ్ నగర్‌లో.. ఆచూకీ తెలియని రెండు వేలమంది పట్టా లబ్ధిదారులు

### అక్రమాల అంతు తెలుస్తామని తహసిల్దారు హెచ్చరిక




**శ్రీకాళహస్తి, నవంబర్ 21 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి పట్టణంలోని రాజీవ్ నగర్‌లో అక్రమాల అంతు తెలుస్తామని తహసిల్దారు లక్ష్మీ నారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కాలనీలో చోటు చేసుకున్న ఆక్రమణలపై ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు సెప్టెంబర్ నెలలో 54 బృందాలుగా ఏర్పడి సమగ్ర సర్వేకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. సర్వే సందర్భంగా రాజీవ్ నగర్లో 6,300 ఇళ్ల స్థలాలు ఉన్నాయన్నారు. అదేవిధంగా2వేల మందికి పైగా పట్టాలు పొంది లబ్ధిదారుల ఆచూకీ లభించలేదన్నారు. రికార్డులను సర్వే అనంతరం సమగ్రంగా పరిశీలించి ఆ మేరకు నిర్ధారణకు వచ్చినట్లు చెప్పారు. ప్రభుత్వం ద్వారా ఇంటి పట్టాలు పొందిన లబ్ధిదారులు తమ స్థలాలు ఆక్రమణకు గురైనా నిర్మాణ పనులు చేపకట్టకపోయినా వివరాలను ఈనెల 30వ తేదీ ఆఖరి గడువు లోపల సమర్పిం చాలని కోరారు. లేనిపక్షంలో అనర్హత వేటు వేయాల్సి వస్తుందని స్పష్టం చేశారు. అర్హులైన లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అధికారులకు సహకరించి తమ స్థలాలను కాపాడుకోవాలని సూచించారు. ఈ వివరాలకు సేకరణకు కార్యాలయంలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## తెలంగాణలో తెలుగుదేశం బలోపేతమే లక్ష్యం



### ఉప్పల్ సభ్యత్వ నమోదులో తెలుగుదేశం నేతల పిలుపు

**ఉప్పల్, నవంబర్ 21 (నిఘా న్యూస్):** ఉప్పల్‌లో తెలుగుదేశం పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యత్వ కార్యక్రమాన్ని గురువారం ఉప్పల్లోనే రామస్వామి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. మల్కాజిగిరి పార్లమెంట్ టిడిపి కన్వీనర్ కందికంటి అశోక్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి టిటిడిపి సమన్వయ కర్త, మాజీ ఎంపి కంభంపాటి రామ్మోహనరావు, పొలిట్ బ్యూరో మెంబర్ బక్కని నర్సింహులు , టిటిడి బోర్డు మెంబర్ నన్నూరి నర్సిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ బలోపేతమే లక్ష్యంగా కార్యాచరణ చేస్తున్నామని అన్నారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేయడానికి పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని టిడిపి సభ్యత్వాల నమోదులో కీలక భూమిక పోషించడం జరుగుతోందని అన్నారు. జరగబోయే ఎన్నికల్లో తెలంగాణలో టిడిపి కీలక పాత్ర పోషించనుందని వారు స్పష్టం చేశారు. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజక వర్గాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరైన ఈ కార్యక్ర మంలో మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన మాజీ ఉపాధ్యక్షులు సామ భూపాల్ రెడ్డి రాష్ట్ర అధికార ప్రతినిధి దుర్గాప్రసాద్, ఐటిడిపి కన్వీనర్ హరికృష్ణ లు పాల్గొన్నారు.

## సాంప్రదాయం ముసుగులో... సెక్యూరిటీకి పంచెలు కట్టించిన అధికారులు

- అధికారుల అనాలోచిత నిర్ణయాలు సాధ్యాసాధ్యాల పరిశీలన లేకపోవడంతో ఇబ్బందులు
- శ్రీకాళహస్తి ఆలయంలో అధికారులు మారితే పద్ధతులన్నీ మారిపోతున్నాయి



**శ్రీకాళహస్తి, నవంబర్ 21 (నిఘా న్యూస్):** నిఘా న్యూస్ శ్రీకాళ హస్తీశ్వర ఆలయంలో కాళహస్తీశ్వరాలయా నికి ఈవోలుగా వస్తు న్న అధికారులు ఒక్కొ క్కరు ఒక్కొక్క పద్ధతులను ప్రవేశపెట్టడం. వారు బదిలీ కావడం లేదా ఉద్యోగ విరమణ చేయడం ఆ విధానాలకు స్వస్తి పలకడం, మరో అధికారి రావడం మరో పద్ధతి ప్రవేశపెట్టడం ఇదే విధంగా కొనసాగు తోంది. 40రోజుల పాటు ఇన్చార్జి ఇఓగా వ్యవహరించిన చంద్రశేఖర్ ఆజాద్ కొన్ని మార్పులు తీసుకొచ్చారు. కొన్ని వివాదాస్పద నిర్ణయాలు కూడా జరిగాయి. ఆలయంలో పనిచేసే అందరూ సంప్రదాయ దుస్తులతో ఉండాలనే నిబంధన పెట్టారు. తప్పనిసరిగా అమలు చేయించారు. యూనిఫాం చొక్కా వేసుకున్న సెక్యూరిటీ సిబ్బంది, హోం గార్డులు ప్యాంట్లకు బదులుగా పంచలు ధరించి విధులకు హాజరయ్యారు. అయితే 20 రోజుల క్రితం బాపిరెడ్డి ఈవోగా బాధ్యతలు తీసుకున్నారు. ఆ తర్వాత ఎవరు చెప్పారో ఏం చెప్పారో తెలియదు గానీ సెక్యూరిటీ సిబ్బంది, హోమ్ గార్డులు తిరిగి ప్యాంట్లతో దర్శనమిస్తున్నారు. హడావుడి నిర్ణయాలు తీసుకోవడం. సాధ్యా సాధ్యాలు పరిశీలించక పోవడంతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇతరుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోక పోవడం, తమ ఆలోచనలను తప్పకుండా అమలు చేయాలని బలవంతం చేయడం లాంటి కారణాల వల్ల ఇటువంటి సాంప్రదాయ పద్ధతులు ముక్కంటి సన్నిధిలో మూడు నాళ్ళ ముచ్చటగా మిగిలిపోతున్నాయి.

## అమీన్పూర్ మున్సిపాలిటీలో అవినీతి జలగ



### ఇంటి నెంబర్ కోసం లంచం తీసుకుంటుండగా ఏసీబీకి చిక్కిన వైనం

**అమీన్‌పూర్, నవంబర్ 21 (నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ మునిసిపాలిటీలో ఓ అవినీతి జలగ ఏసీబీకి చిక్కింది. ఐలాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన సచిన్ ఓ ఇంటి నంబరు కెటాయింపులో మల్లేశ్ అనే వ్యక్తి వద్ద లంచం తీసుకున్న ఆధారాలతో ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. సంగారెడ్డి జిల్లా ఐలాపూర్ గ్రామ పంచాయతీ ఇటీవలే అమీన్ పూర్ మునిసిపాలిటీలో వీలినం అయ్యిం ది. అయితే అదే క్రమంలో తలారి మల్లేశ్ అనే వ్యక్తి ఇంటి నంబరు కోసం కార్యదర్శి సచిన్ ను ఆశ్రయించాడు. ఇంటి నంబరు కోసం 25 వేలకు ఒప్పందం చేసుకున్న కార్యదర్శి సచిన్ తొలి విడతగా రూ.10 వేలు తీసుకున్నాడు.తదుపరి రూ.15వేలకు లంచం తీసుకుంటుండగా పిర్యాదు దారుడు మల్లేశ్ తీసిన వీడియోల ఆధారంగా సెప్టెంబర్ నెలలో ఏసీబికి ఫిర్యాదు చేశారు. మల్లేశ్ ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఏసిబి అధికారులు సచిన్ ను విచారించారు. సచిన్ పదవీకాలంలో ఐలాపూర్‌లో ఇచ్చిన ఇంటి నంబర్ల జాబితాను సేకరించి విచారణ చేపట్టిన ఏసీబీ అధికారులు సచిన్ ను అదుపులోకి తీసుకున్నారు.

## ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం


### ముదిరాజ్‌లు రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ఉంది
### మత్స్యకార సంఘం మండల అధ్యక్షులు బాలస్వామి

**పెబ్బేరు, నవంబర్ 21 (నిఘా న్యూస్):** ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బండ ప్రకాష్ ముదిరాజ్ పిలుపుమేరకు గురువారం పెబ్బేరు మత్స్య సహకార సంఘం భవనంలో జెండా ఎగురవేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మత్స్యకార సంఘం మండల అధ్య క్షులు గోల్డ్ బాలస్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభు త్వం ఎన్నికలలో ఇచ్చిన పది రకాల హామీలు వెంటనే నెరవేర్చాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి మత్స్యకారులకు అండగా ఉండడంతో మత్స్యకారులు చేపల పెంపకంలో ముందడుగులో ఉన్నారన్నారు. మత్స్యకారుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు. మత్స్యకారులకు ఉచితంగా చేపల పంపిణీ సబ్సిడీతో పాటు వాహనాలు ఇవ్వడం హర్షించదగ్గ విషయమన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ హయాంలో మత్స్యకారులకు అన్నిరకాల ప్రోత్సాహం అందుతుందని ఎమ్మెల్యే మేఘారెడ్డి ముదిరాజులకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. సంఘం నాయకులు ఐక్యంగా ఉండి వృత్తిని కొనసాగించు కోవాలన్నారు. ముదిరాజ్‌లు రాజకీ యంగా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో మత్స్యకార సంఘం పట్టణ అధ్యక్షులు చింతకాయల కురుమూర్తి, కార్యదర్శి మహేష్, గోనెల సహదేవుడు, భీముడు, యువజన సంఘం గౌరవ అధ్యక్షులు సంగనమోని శ్రీనివాసులు, అధ్యక్షులు గోనెల భరత్, వెంకటేష్, దేవి ప్రసాద్, నరసింహ, రఘు, కటికల పురుషోత్తం, రాముడు, ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బోడ్రాయి పున: ప్రతిష్ట మహోత్సవం

- వీఐపీల సేవలో తరించిన దేవస్థాన సేవాసమితి
- ఏర్పాట్లను గాలికి వదిలేసిన నేతలు
- భారీగా తరలివచ్చిన మహిళలు
- కనీస సౌకర్యాలు లేక ఇబ్బంది పడ్డ భక్తులు





**అంబర్‌పేట, నవంబర్ 21(నిఘా న్యూస్):** అంబర్ పేట దేవస్థాన సేవా సమితి ఆధ్వర్యంలో బొడ్రాయి ( నాభి శిల) పునర్ ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. పునర్ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా ఈనెల ఆరవ తేదీన భూమి పూజను నిర్వహించారు. అనంతరం మూడు రోజులపాటు వేద పండితులు మంత్రోచ్ఛ రణల నడుమ బొడ్రాయి (నాభి శిల) పునర్ ప్రతిష్ట మహోత్సవం జరిగింది. ఆఖరి రోజు గురువారం అంబర్ పేట గ్రామ మహిళలు బొడ్రాయికి ఒడిబియ్యం, బోనాలను భక్తిశ్రద్ధలతో సమర్పించారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మాజీ ఎంపీ వి.హనుమంత రావు, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, అంబర్ పేట్ శంకర్ ముదిరాజ్, సెంట్రల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు డాక్టర్ గౌతమ్ రావు, ఉమా రమేష్ యాదవ్, బొడ్రాయి పునర్ ప్రతిష్ట కమిటీ కన్వీనర్ చింతల శ్రీనివాస్ ముదిరాజ్ పాల్గొని బొడ్రాయికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇదిలా ఉండగా బొడ్రాయి పునర్ ప్రతిష్ట సందర్భంగా భక్తులకు ఇబ్బంది కలగ కుండా తగిన సౌకర్యాలు కల్పించాల్సిన దేవస్థాన సేవా సమితి ఆ దిశగా చర్యలు తీసుకులేదనే ఆరో పణలు వెల్లువెత్తాయి. గురువారం బొడ్రాయికి బోనాలు ఒడిబియ్యం సమర్పించడానికి పెద్ద సంఖ్యలో మహిళలు తరలివచ్చారు. రద్దీ కనుగుణంగా అక్కడ ఏర్పాట్లు లేకపోవడం, దేవస్థానం సేవా సమితి ప్రతినిధులు విఐపిల సేవాలో నిమగ్నమవడంతో తాము తీవ్ర ఇబ్బందులు పడ్డామని భక్తులు ఆరోపించారు. వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, రాజకీయ నేతలు వారికి మర్యాద చేయడానికి ఆసక్తి చూపిన దేవస్థాన సేవా సమితి ప్రతినిధులు ఏర్పాట్లను పూర్తిగా విస్మరించారని వారు ఆరోపించారు. బొడ్రా యిని దర్శించుకున్న వారిని పంపించేవారు కరువవ్వ డంతో లైన్ ముందుకు కదలక బోనం తలపై ఎత్తుకొని గంటల తరబడి క్యూ లైన్ లో నిలబడాల్సి వచ్చిందని మహిళా భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడ బందోబస్తు వచ్చిన పోలీసులు సైతం చోద్యం చూస్తూ ఉన్నారని, దీంతో బొడ్రాయిని దర్శించు కోవడానికి గంటల సమయం పట్టిందని వారు వాపోయారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com